



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 238 | ది. 28-11-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 238 | Date : 28-11-2025 | Friday | Pages : 8 | Rs.1/- |





దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS CP PLUS enhancing vision Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 238 | ది. 28-11-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 238 | Date : 28-11-2025 | Friday | Pages : 8 | Rs.1/- |

## 4 వారాలే గడువు
## ఏపీ మండలి చైర్మన్‌కు హైకోర్టు ఆదేశం



**అమరావతి,నవంబర్ 27 (వార్తాప్రభ) :** ఏపీ శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజును ఉద్దేశించి రాష్ట్ర హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక చైర్మన్‌గా బాధ్యతలు గుర్తుంచుకోవాలని సూచించింది. ఎవరో గుర్తు చేసే పరిస్థితి తెచ్చుకోవద్దని వ్యాఖ్యానించింది. నాలుగు వారాల్లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. ఈ మేరకు తాజాగా గురువారం జరిగిన విచారణలో మండలి చైర్మన్‌ను ఉద్దేశించి హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విషయం ఇదీ.... వైసీపీ తరఫు మండలికి ఎన్నికైన ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన జయ మంగళ వెంకట రమణ గత ఏడాది వైసీపీకి రాజీనామా చేశారు. అనంతరం.. ఆయన టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలో తన శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను చైర్మన్‌కు అందించారు. అయితే.. ఇది జరిగి నెలలు గడిచినా.. చైర్మన్ ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. వాస్తవానికి వైసీపీ నుంచి బయటకు వచ్చిన మండలి సభ్యుల రాజీనామాలు ఏవీ కూడా ఆమోదించలేదు. అయితే.. జయ మంగళ వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. తన రాజీనామాపై మండలి చైర్మన్ నిర్ణయం తీసుకునేలా ఆదేశించాలని కోరారు. దీనిపై గతంలోనే విచారణ జరిపిన హైకోర్టు.. చైర్మన్‌ను వివరణ కోరింది. దీనికి చైర్మన్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. దీంతో మరోసారి జయమంగళ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం జరిగిన విచారణలో హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో మండలి చైర్మన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేసింది. ఇన్నాళ్లయినా ఎందుకు నిర్ణయం తీసుకోలేక పోయారని చైర్మన్ మోషేన్ రాజును ఉద్దేశించి ప్రశ్నించిన హైకోర్టు.బాధ్యతలను గుర్తెరగాలని సూచించింది. ఎవరో వచ్చి బాధ్యతలు గుర్తు చేసే పరిస్థితి తెచ్చుకోవద్దని తెలిపింది. అదేసమయంలో 4 వారాల్లో జయమంగళ రాజీనామాపై చర్యలు తీసుకుని.. సంబంధిత సమాచారాన్ని ఆయనకు తెలియజేయాలని ఆదేశించింది. మండలి చైర్మన్‌గా బాధ్యతగా వ్యవహరించాలని సూచించింది.

# నలుచెరగులా తిరుమల శ్రీవారి ఆధ్యాత్మిక వైభవం

**తిరుమల తిరుపతి దేవస్థానంపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం**

- ఆధ్యాత్మికం, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా టీటీడీ
- శ్రీవారి సేవకులుగా వైద్య నిపుణులకు అవకాశం
- వైకుంఠ ఏకాదశి దర్శనాలకు పటిష్టంగా ఏర్పాట్లు
- ప్రధాన దేవాలయాల్లో తిరుమల తరహా విధానాలు
- బోర్డు సభ్యుల కమిటీల పర్యవేక్షణలో కొత్త దేవాలయాల నిర్మాణం
- పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణకు టీటీడీ కార్యాచరణ





**అమరావతి,నవంబర్ 27 (వార్తాప్రభ) :** ప్రపంచం నలుచెరగులా తిరుమల తిరుపతి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా కార్యక్రమాలు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీని ఆదేశించారు. ఆధ్యాత్మికం, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా తిరుమల తిరుపతి దేవస్థానం మారాలని సూచించారు. గురువారం సచివాలయంలో దేవాదాయశాఖ, తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. తిరుమల ఆలయంలో అనుసరించే అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో అమలు చేసేందుకు ఆలోచన చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రసాదం తయారీ, క్యూ మేనేజ్మెంట్ సిస్టం సహా వివిధ అంశాల్లో ఈ విధానాలను అనుసరించాలని దేవాదాయశాఖకు సూచనలు చేశారు. ప్రసాదాల తయారీ కోసం ఆర్గానిక్ ఉత్పత్తులను ఎంచుకోవాలని సీఎం స్పష్టం చేశారు. తిరుమలలో భక్తుల నిర్వహణకు సంబంధించి సాంకేతికతను వినియోగించాలని పేర్కొన్నారు. భక్తులకు దర్శన సౌలభ్యం కల్పించటమే ప్రధాన లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలని సూచనలు చేశారు. టీటీడీ భక్తుల పోర్టల్ ను ఆర్టీజీఎస్ తో అనుసంధానించాలని ఆదేశించారు.

**టీటీడీ ఆస్పత్రుల్లో అత్యుత్తమ వైద్య సేవలు..** తిరుపతిలో ఉన్న ఆస్పత్రులన్నీ ఓ మోడల్ గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులను అనుసంధానిస్తూ మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఆస్పత్రుల తరహాలోనే వీటి నిర్వహణ కూడా చేపట్టాలని సీఎం సూచించారు. అత్యుత్తమ వైద్య నిపుణులైన డాక్టర్లను కూడా శ్రీవారి సేవకులుగా ఆహ్వానించి ఈ ఆస్పత్రుల ద్వారా వైద్య సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి టీటీడీని ఆదేశించారు. అలాగే నేరుగా ఉత్పత్తిదారుల నుంచే ఔషధాలు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. అత్యవసర సమయాల్లో క్యూలైన్లలోని భక్తులను వేగంగా ఆస్పత్రులకు తరలించేందుకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తిరుమల లో కాలుష్య నివారణకు ఈవీ వాహనాలు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలను నిర్వహించాలని అన్నారు. అలాగే అన్ని సేవల్నీ వాట్సప్ గవర్నెన్సు లోకి తీసుకువచ్చి భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు. వైకుంఠ ఏకాదశికి పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని ఎక్కడా సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని టీటీడీకి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వైకుంఠ ఏకాదశికి అన్ని భాషల్లోనూ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించాలని సూచనలు చేశారు. వీలైనంత మంది ఎక్కువ భక్తులు దర్శనాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమల ఆధ్వర్యంలో నడిచే అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదానం జరిగేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. తిరుమలలో దివ్య ఔషధవనం, బయోడైవర్సిటీ కాపాడేలా చర్యలు చేపట్టాలన్నారు. తిరుమల కొండలపై వివిధ రకాల పుష్పజాతుల మొక్కలు నాటాలన్నారు.

**కొత్తగా నిర్మించే 5 వేల దేవాలయాల రీడిజైన్..** రాష్ట్రంలో కొత్తగా నిర్మించనున్న 5 వేల దేవాలయాలను రీడిజైన్ చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఆ దేవాలయాల్లో ఆధ్యాత్మికత, ప్రశాంతత ఉట్టిపడేలా ప్రత్యేకంగా ప్రణాళిక చేయాలని సూచించారు. వీటి నిర్మాణాన్ని పాలకమండలి సభ్యుల కమిటీ పర్యవేక్షించేలా చూడాలన్నారు. కొత్త దేవాలయాల నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణ పై కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో 8 దేవాలయాలతో పాటు నవీ ముంబై, తమిళనాడు లోని ఉలందూర్ పేటలో కొత్తగా టీటీడీ దేవాలయాలను నిర్మాణం చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కోయంబత్తూర్ లోనూ ఆలయ నిర్మాణానికి ఓ భక్తుడు ముందుకు వచ్చారని తెలిపారు. అస్సాంలోనూ టీటీడీ ఆలయ నిర్మాణానికి 10 ఎకరాలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కేటాయించారని సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి మరింత స్థలాన్ని కేటాయించాలని కోరనున్నట్టు తెలిపారు. దేశంలోనూ విదేశాల్లోను నిర్మించే ప్రతీ ఆలయం టీటీడీ ప్రధాన ఆలయానికి అనుసంధానం కావాలని సీఎం పేర్కొన్నారు. శ్రీవారి ధనానికి, ఆస్తులకు జవాబుదారీగా ఉండాలని ఎక్కడా దుర్వినియోగానికి చోటు లేకుండా పారదర్శకంగా వాటిని నిర్వహించాలని సీఎం సూచనలు జారీచేశారు. అలాగే ఒంటిమిట్ట రామాలయంలో భక్తుల సంఖ్య పెరిగేలా విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని దేవాదాయశాఖను సీఎం ఆదేశించారు. దేవాలయాల పవిత్రతను కాపాడుతూనే ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు.

**వేగంగా భక్తుల దర్శనానికి చర్యలు..** తిరుమల ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకు వేగంగా దర్శనాలు జరిగేలా వినూత్న కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం నిముషానికి 8 మంది భక్తుల చొప్పున దర్శనాలు చేసుకుంటున్నట్టు టీటీడీ అధికారులు వివరించారు. పండుగలు, ప్రత్యేక సమయాల్లో సాధారణ భక్తులకే పెద్దపీట వేస్తున్నట్టు సీఎంకు తెలిపారు. దర్శనంతో పాటు కాటేజీ బుకింగ్ ఒకే మారు జరిగేలా చూస్తున్నామని తద్వారా దుర్వినియోగం అరికట్టామని సీఎంకు తెలియచేశారు. లడ్డూ నాణ్యతను గణనీయంగా పెంచటంతో పాటు అన్న ప్రసాదంలో వడ కూడా అందిస్తున్నామని తెలిపారు. కిచెన్ ను కూడా ఆటోమేషన్ చేసి 2.75 లక్షల మందికి అన్న ప్రసాదం చేసేలా ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణను అడ్డా తరహా యాప్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్టు వివరించారు. తిరుమలలో కాటేజీలు, వీధుల పేర్లను కూడా పురాణాలు, క్షేత్ర పాశస్త్యం వచ్చేలా పెట్టనున్నట్టు అధికారులు వివరించారు.

# ఫ్రీ బస్సు ఇవ్వమని అడిగారా?..

### -తెలుగు రాష్ట్రాల్లో ఉచితాలపై వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు



**తెనాలి, నవంబర్ 27 (వార్తాప్రభ) :** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉచిత పథకాలను ఉద్దేశించి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫ్రీ బస్సు ఇవ్వండి.. మేము తిరుగుతాం అని మహిళలు అడిగారా..?ప్రభుత్వాలు ఎందుకు ఉచిత పథకాలు తీసుకువస్తోందని ప్రశ్నించారు. సంపద సృష్టించే మార్గం చూడాలి కానీ అప్పులు తెచ్చి ఉచితాలు ఇవ్వడం సరికాదని తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆంధ్ర ప్రదేశ్?లోని గుంటూరు తెనాలిలో నిర్వహించిన సేవా జ్యోతి పురస్కార ప్రదాన కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏది కూడా ఉచితంగా ఇవ్వకూడదనేది నా అభిప్రాయం అన్నారు. ఉచిత పథకాలు ఇస్తుంటే నాకేం నష్టం కాదు. కానీ ఉదయం ఉచిత పథకాలు ఇచ్చి సాయంత్రం మద్యం రూపంలో ప్రభుత్వాలు మళ్లీ ప్రజల వద్ద నుంచి డబ్బులు వెనక్కి రాబట్టుకుంటున్నాయన్నారు. ఇది నవ్వులాట కాదని భయంకరమైన సత్యం అన్నారు. పేదలకు విద్యా, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలని మిగతవేవి కూడా ఉచితం ఉండకూడదన్నారు. ఉచితాలు ఏమాత్రం మంచివి కాదని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు ఈ విషయాన్ని ఆలోచించాలన్నారు.

**In the Court of the Hon'ble V Addl. Civil Judge (Junior Division) At Vijayawada**
I.A. 390/2025 In O.S. 2221/2023
Between :-
Union Bank of India
(E- Andhra Bank)
Krishna Lanka Branch,
Vijayawada .... Petitioner/Plaintiff
And
Vetagiri Ashok And An Other
... Respondents/Defendants
**SUBSTITUTE SERVICE OF SUMMONS**
**Respondent No. 1 :**
Vetagiri Ashok, S/o. Raju,
R/o. D.No. 277, Block - E,
Vamby Colony, Ajithsingh Nagar,
Vijayawada - 15.
పై నెంబరు పిటీషనులో ఒకటవ రెస్పాండెంట్ అయిన మీకు పై పిటీషను I.A. 390/2025 నోటీసులు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు పిటీషను సంగతులు తెలియచేయవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించియున్నారు. కావున ది. 15-12-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరయి మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
**వాయిదా : 15-12-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
**L.V.V.N. Bhanu Priya**
**S.V. Subba Rao**
Advocates
Moghalrajpuram, Vijayawada.
Cell No. : 9441463180
26-11-2025

**IN THE COURT OF THE HON'BLE XIth ADDL. DISTRICT JUDGE GUDIVADA**
E.P. 455/2018 In O.P. 876/2012
Between :-
M/s. Manappuram Finance Ltd.,
Rep. by its Junior Manager/
Authorized Agent, Vijayawada.
... D.H.R.
And
D. Subrahmanyeswara Rao &
Others ... J.D.Rs
To
**J.D.R. No. 1 :**
D. Subrahmanyeswara Rao,
S/o. Kanaka Chinta Rao,
D.No. 3/124, B.C. Colony,
Akunuru (Post),
Vuyyuru (Mandal),
Krishna District.
పై నెంబరు E.P. ను D.H.R. డిక్రి బాకీని వసూళ్ళు జరిపించు కొనే నిమిత్తం J.D.R. No. 1 పై దాఖలు చేసుకొని యున్నారు. సదరు J.D.R. No. 1 కు ఎన్నిసార్లు Order 21 Rule 22 నోటీసులు పంపిననూ తీసుకొనని కారణంగా శ్రీ కోర్టు వారు ఈ పబ్లికేషన్ ఆర్డరు చేయుచూ ది. 02-12-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు J.D.R. No. 1 ను స్వయంగా కాని లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న తెలుపుకొనవలెను.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
**కొటారి శ్రీనివాసరావు**
**కట్టా బాలకృష్ణ**
Advocates for D.H.R.
Gudivada.
Cell No. : 9440518900
26-11-2025

# భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు

### -ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి,నవంబర్ 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పెద్దఎత్తున జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధికి బాసటగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులు వేగవంతం చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గురువారం నాడు తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో ఏపీ ట్రాన్స్ కో, ఏపీఎస్పీడీసీఎల్ కు చెందిన ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టుల నిర్మాణాలు, పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త పరిశ్రమల స్థాపన, తయారీ యూనిట్ల విస్తరణ, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో... పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న పరిశ్రమలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా ముఖ్యమైన విద్యుత్ ను అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. భవిష్యత్తు విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమలతో పాటు గృహ వినియోగదారులు, వ్యవసాయ రంగానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా విద్యుత్ సంస్థలు ముందుగానే సిద్ధం కావాలని ఆయన సూచించారు. భవిష్యత్‌లో పెరుగనున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కలిసి పని చేద్దాం

- యావత్ ప్రపంచం ప్రయోజనం పొందాలి
- జర్మనీ ప్రతినిధుల తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, నవంబర్ 27 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కలిసి పని చేద్దాం, యావత్ ప్రపంచం ప్రయోజనం పొందాలని ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ప్రజా భవన్ లో జర్మనీ ప్రతినిధులతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వివిధ దేశాల రాజకీయ పార్టీలను ఒకచోట చేర్చి పురోగమన ఆలోచనా దిశలో నడిపించే మీ కృషిని మేము ఎంతో అభినందిస్తున్నామని జర్మన్ డెలిగేట్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. అభివృద్ధిచెందిన దేశాల్లోనూ, అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ రైట్ వింగ్ భావజాలం ప్రమాదకరంగా మారుతోందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలకు, వాటి విలువలకు ప్రమాదం కలిగిస్తుంది ఈ భావజాల వ్యాప్తి వల్ల ప్రమాదం పొంచి ఉందని చెప్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. స్వేచ్ఛ %-% న్యాయం %-% ఐక్యత అనే సిద్ధాంతాలతో నడిచే సోషియల్ డెమోక్రటిక్ పార్టీ స్వతంత్ర సంస్థలా పని చేస్తూ ప్రపంచంలోని పలు రాజకీయ పార్టీలతో కలిసి ప్రోగ్రెసివ్ ఆలోచనను ముందుకు తీసుకెళ్లడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. సోషియల్ డెమోక్రటిక్ పార్టీకి 160 ఏళ్ల చరిత్ర చరిత్ర ఉందని తెలిసి ఆనందంగా ఉంది. మీ పార్టీలాగే మేము కూడా వందేళ్ల చరిత్ర కలిగిన అతిపెద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన వారసులం. ఈ దేశానికి స్వాతంత్రాన్ని తీసుకు రావడంతో పాటు దేశ నిర్మాణంలో అత్యంత కీలకంగా నిలిచిన పార్టీకి చెందిన వారమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీని మీరు కలవడం మాకు ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రోగ్రెసివ్ భావజాల వ్యాప్తికి కృషి చేస్తున్నారు. రాహుల్ గాంధీ మార్గ దర్శకత్వంలో ఇటీవల హైదరాబాదులో భారత్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించగలిగాము. అందులో 100కు పైగా దేశాలు పాల్గొని ప్రోగ్రెసివ్ ఆలోచనలు, పేదరిక నిర్మూలన వంటి అంశాలపై విస్తృత చర్చలు చేయడం జరిగిందని చెప్పారు. రైట్ వింగ్ భావజాలం వల్ల ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కల్గిస్తోంది, విద్వేశ భావం ప్రభలుతోంది అన్నారు. స్వేచ్ఛగా అభిప్రాయాల పంచకోవడం లేకుండా బలవతంగా వారి అభిప్రాయాలను, భావాలను ప్రజలపై రుద్దే ప్రయత్నం పెద్ద ఎత్తున జరుగుతోంది. దీనివల్ల దేశంలోనే కాదు ప్రపంచమంతటా ఆందోళనలు, అస్థిరత పెరుగుతున్నాయి. ప్రజాస్వామ్య విలువలను నమ్మే వాళ్లందరికీ ఇది బాధాకర విషయమని అన్నారు. జర్మనీ గొప్ప చరిత్ర కలిగిన దేశం. ప్రత్యేకంగా మెటలర్జీ రంగంలో మీ నైపుణ్యం ప్రపంచ ప్రసిద్ధం. ఇది ఆర్థిక %-% రాజకీయ సంబంధాలకు ఒక బలమైన అనుసంధాన బంధం లాంటిది. ఇటువంటి సాంకేతికతలను, పారిశ్రామిక అభివృద్ధిని భారతం కూడా ఆహ్వానిస్తుంది. మా నాయకత్వం కూడా జర్మనీతో మరింత సహకారం పెంపొందించడానికి ఆసక్తి చూపుతోందని చెప్పారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం “విజన్ 2047ష డాక్యుమెంట్ ను తీసుకువస్తోంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే మా ప్రజాప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం. రాష్ట్రంలో వనరులు, మౌలిక సదుపాయాలు విస్తారంగా ఉన్నాయి. మా ప్రజా ప్రభుత్వం కూడా ధృఢ సంకల్పంతో నిర్ణయాలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజాభవన్ లోని మీటింగ్ హాల్ లో జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవి, బలరామ్ నాయక్, సురేష్ షెట్కార్, జర్మనీకి చెందిన ఫ్రెడ్రిచ్ ఈబర్ట్ స్టిఫ్టింగ్ సంస్థకు చెందిన ప్రతినిధులు డాక్టర్ సబీనా, మిక్రో గ్యాంథర్, క్రిస్టోఫస్, మాండ్వి కులక్షేత్ర, అనురాగ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు. తదితరలు పాల్గొన్నారు.

# తెనాలి మధుర స్మృతులు ఎన్నటికీ మరువలేనివి

### -భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**తెనాలి,నవంబర్ 27 (వార్తాప్రభ) :** గడచిన ఐదు దశాబ్దాల కాలంలో వేరువేరు సందర్భాల్లో ఆంధ్ర ప్యారిస్ గా కీర్తి పొందిన తెనాలిలో గడిపిన క్షణాలు, ఇక్కడ వ్యక్తులతో పెను వేసుకున్న సాన్నిహిత్యం జీవితంలో ఎన్నటికీ మరువలేనివని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. తెనాలి తో తనకు గల అనుబంధాన్ని ఒకసారి గుర్తు చేసుకున్నారు. పట్టణంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఎక్కడికి వచ్చిన వెంకయ్య నాయుడు ముందుగా మాజీ మంత్రి ఎడ్లపాటి వెంకట్రావు ఇంటికి వచ్చిన సందర్భంగా సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. 1980 నుంచి తెనాలిలో ఆంధ్ర పత్రిక విలేకరిగా, పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో తెలుగు పండిట్ గా తాను పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా నిమ్మరాజు గుర్తు చేశారు. ఆ సమయంలో వెంకయ్య నాయుడు బిజెపి ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షునిగా అనేకమార్లు తెనాలిలో పర్యటించారని అన్నారు. 1977 పార్లమెంటు ఎన్నికల్లో జనతా పార్టీ ఒంగోలు అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో తొలిసారిగా తన స్వస్థలమైన అమ్మనబ్రోలు వచ్చినప్పుడు వెంకయ్య నాయుడు తొలిసారి తనకు పరిచయమైనారని అప్పటినుంచి నేటి వరకు ఎంతో స్నేహపూర్వకంగా ఆత్మీయంగా తమ పరిచయం కొనసాగుతోందని చలపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడుని కలిసిన వారిలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రులు నన్నపనేని రాజకుమారి, మండలి బుద్ధ ప్రసాద్, డాక్టర్ కామినేని శ్రీనివాస్, టొబాకో బోర్డు మాజీ చైర్మన్ ఎడ్లపాటి రఘునాథ బాబు దంపతులు, తదితరులున్నారు.

# ఎడిటోరియల్

## అసెంబ్లీకి వైసీపీ... అనూహ్యమైన సన్నివేశం

వైసీపీ అసెంబ్లీకి రావడం లేదు అన్నది తెలిసిందే. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలు అయిన తరువాత కేవలం 11 సీట్లు మాత్రమే దక్కిన నేపథ్యంలో ఆ పార్టీ అధినాయకత్వం అసెంబ్లీకి హాజరు కాకూడదు అని ఒక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా తాము ఉన్నందువల్ల తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. అయితే రూల్స్ అంగీకరించవని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెబుతూనే ఉన్నారు. అసెంబ్లీకి వస్తే వారికి మైక్ ఇస్తామని ప్రజా సమస్యల మీద చర్చించవచ్చు అని చెబుతున్నారు. అయితే అసెంబ్లీకి మాత్రం వైసీపీ హాజరు కావడం లేదు. ఈ విషయం అలా ఉంటే అసెంబ్లీలో వైసీపీ ప్రత్యక్షం కావడం మాత్రం ఆశ్చర్యం కలిగించేదే. అయితే అది అసలు అసెంబ్లీలో కానే కాదు, మాక్ అసెంబ్లీలో అన్న మాట. రాజ్యాంగ దినోత్సవాన్ని ఏపీ ప్రభుత్వం ఈసారి ఘనంగా నిర్వహించింది. ప్రజాస్వామ్యానికి వేదిక అయిన అసెంబ్లీకి ఏకంగా ఏపీ మొత్తంగా ఉన్న 175 అసెంబ్లీ సీట్ల నుంది 175 మంది విద్యార్థినీ విద్యార్థులను తీసుకుని వచ్చి మాక్ అసెంబ్లీ నిర్వహించారు దాంతో ఒరిజినల్ అసెంబ్లీ మాదిరిగానే మాక్ అసెంబ్లీ కూడా ఎంతో ఆసక్తిని పెంచింది. అధికార ప్రతిపక్ష సభ్యులు అంతా సభలో కనిపించారు. గత ఏణ్ణర్థం కాలం లేని ఆ లోటుని మాక్ అసెంబ్లీ తీర్చేసింది. ఇక సభలో అధికార విపక్ష సభ్యుల మధ్య వివిధ అంశాలకు సంబంధించి వాదులాట సాగడం విపక్ష సభ్యులు స్పీకర్ పోడియం దాకా వెళ్ళడం వారిని అదుపు చేసేందుకు అధికార పక్షం వైపు నుంచి సభ్యులు పోటా పోటీగా రావడం దాంతో గందరగోళం చోటు చేసుకోవడం వంటివి జరిగాయి. ఈ దశలో సైలెన్స్ అంటూ స్పీకర్ స్థానంలో ఉన్న విద్యార్థిని పలు మార్లు హెచ్చరించడం జరిగాయి. దయచేసి ఎవరి స్థానాల్లోకి వారు వెళ్ళి కూర్చోండి అని స్పీకర్ మందలించడం జరిగింది. అప్పటికీ మాట వినని సభ్యులను మార్షల్స్ బలవంతంగా తీసుకుని వెళ్ళి సభ నుంచి బయటకు పంపించడం జరిగిపోయాయి. అసెంబ్లీ అంటే అధికార ప్రతిపక్ష సభ్యుల కలయిక అని అంశాల మీద చర్చ అని విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ కూడా నిరూపించింది. అయితే ఏపీ అసెంబ్లీలో మాత్రం విపక్షం రాకపోవడం కొంత బాధాకరం అన్న మాట ఉంది. మరి అసెంబ్లీకి వైసీపీ ఈ మొత్తం టెర్మ్ లో అయినా హాజరవుతుందా లేదా అన్నది అయితే ఒక చర్చగానే ఉంది. ఏది ఏమైనా మాక్ అసెంబ్లీ రూపంలో అయినా శాసనసభలో వైసీపీ విపక్ష పాత్రను చూడగలిగామని అంటున్నారు అంతా.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్





విజయవాడ పశ్చిమ నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి గురు వారం ఉదయం అజిత్ సింగ్ నగర్ లో ఉన్న రవీంద్ర సినిమాస్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన దంపతులకు ఆశీస్సులు అందించిన ఎన్ఆర్ఐ గిరిబాబు



విస్సన్నపేట నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక మండలంలోని వేమిరెడ్డిపల్లి గ్యాస్ డీలర్ నెక్కలపు సుబ్బారావు ఇంట జరిగిన వివాహ వేడుకలో ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు పాల్గొని నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, రాజా, వేణు తుమ్మలపల్లి సత్యనారాయణ, ఎం శివయ్య, జె అప్పారావు తదితరులు ఆశీస్సులు అందించిన వారిలో ఉన్నారు.

## వెన్నెల నవ్వితే

వెన్నెలమ్మ చల్లదనము
వెన్న వోలె మెత్తదనము
పున్నమి నాటి వేళలో
ఉండునోయి! నిండుదనము
రూపేమో తెల్లదనము
గుణమేమో ఘనము ఘనము
వెన్నెలమ్మ చక్కదనము
ఆకాశము జన్మ స్థలము
వెన్నెలమ్మ నవ్వితే
పౌర్ణమి అరుదెంచితే
జగమంతా వెలుగుమయము
కలుగును నేత్రానందము
వెన్నెల రాత్రుల్లో
మదికెంతో హాయి హాయి
పక్షపాతమే లేనిది
ఉపకారమే చేయునది
ఎటుచూసినా వెన్నెల
దాని మోమెంతో కళకళ
ఉట్టిపడును శాంతిగుణము
అందరికీ బహు ఇష్టము
వెన్నెల్లా ఉందామా!
వన్నె వసుధకు తెద్దామా!
జాబిలితో జతకట్టి
సరదాగా ఆడుదామా!

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,సెల్:99664145

## పుణ్యప్రదం... స్వాములకు అన్నదానం



విజయవాడ పశ్చిమ నవంబరు 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)అనేక కఠిన నియమాలు పాటిస్తూ, దీక్షతో అయ్యప్పమాల ధరించే స్వాములకు అన్నదానం చెయ్యటం గొప్ప పుణ్యప్రదమైన కార్యక్రమం అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కూన రాంజీ అన్నారు. గొల్లపూడి అయ్యప్పస్వామి దేవస్థాన ంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో బుధవారం అన్నదా నాన్ని రాంజీ ప్రారంభిం చారు.



ఆయన మాట్లాడుతూ మాలధారణ చేసిన స్వాముల రూపంలో అయ్యప్ప ఉంటారని, స్వాములకు అన్నదానం చేయటం అయ్యప్పకు మహానివేదన చెయ్యటంతో సమానం అన్నారు. ఏటా 60 రోజుల పాటు సగటున రోజుకు మూడువేల మందికి అన్నదానం చేస్తున్న ఆలయ నిర్వాహకుల సేవాభావాన్ని ప్రశంసించారు. స్వయంగా స్వాములకు భిక్ష వడ్డించారు. తొలుత అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి సమర్పించారు. దేవస్థానం అధ్యక్షుడు గెల్లి మోహనరావు, అన్నదాన కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు పాల్గొన్నారు.

## “డిజి లక్ష్మీ” డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి..

**అడిషనల్ మిషన్ డైరెక్టర్ కే ఎన్ వెంకటేశ్వరరావు, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**







విజయవాడ పశ్చిమ నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి, సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది.. స్వయం సహాయక మహిళలకు ఉపాధి కల్పిస్తూ వారిని ఆర్థికంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం “డిజి లక్ష్మీ” కియోస్క్ కామన్ సర్వీస్ సెంటర్లు ( సీ ఎస్సీ) ల ఏర్పాటుకు సంకల్పించింది.. అందులో భాగంగా విజయవాడ, పశ్చిమ నియోజకవర్గం, హెచ్ బీ కాలనీలో “డిజి లక్ష్మి “కియోస్క్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. అడిషనల్ మిషన్ డైరెక్టర్(ఎ ఎం డి ) కే ఎన్ వెంకటేశ్వరరావు , పీ ఓ,( యు సీ డీ,) పీ వెంకట నారాయణ, కార్పొరేటర్ చైతన్య రెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో కలిసి ప్రారంభించారు.(ఎ ఎం డీ)కే ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాన్యులకు సైతం డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చి “డిజి లక్ష్మీ” పేరుతో కియోస్క్ సెంటర్ లను ప్రారంభిస్తున్నారని తెలిపారు.. నిర్దేశిత రుసుము చెల్లించి ప్రభుత్వ సేవలను స్థానిక ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య, పత్తి నాగేశ్వరరావు సి డి ఓ శ్రీకాంత్,టెక్నికల్ ఎక్స్పర్ట్ సుజాత, జ్యోత్స్న, స్టేట్ మేనేజర్ సయ్యద్ సైదావలి, సీ ఓ స్వాతి, సీ ఎల్ ఆర్ పి రాణి

## తాగునీటి ప్యూర్ పయర్స్ బాగు చేయించిన రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్





విజయవాడ పశ్చిమ నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) రోటరీ క్లబ్ విజయవాడ మిడ్ టౌన్ వారి ఆధ్వర్యంలో గురువారం రామరాజ్య నగర్ జీఎన్ఆర్ నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో పాడైపోయినటువంటి మంచినీటి ప్యూరిఫైయర్ను బాగు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు గత కొన్ని రోజులుగా పరిశుభ్రమైన మంచినీరు కోసం పాఠశాల బయట నుండి పాఠశాల తరఫున కాన్స్ తెప్పించవలసి వస్తుంది. ఒక్కొక్కసారి పాఠశాల మంచినీటి పంపులలో దుర్వాసన రావడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి రవికుమార్ రోటరీ క్లబ్ అధ్యక్షులు వి చంద్రశేఖర్ దృష్టికి తీసుకొని రాగా రోటరీ క్లబ్ సభ్యులు ఆడిటర్ సుబ్రహ్మణ్యం మొత్తం ఖర్చులు భరించి బాగు చేయించి పంపులు, టైల్స్, నీటిపారుదల వ్యవస్థను సరి చేయించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ సభ్యులు పాఠశాలకు విచ్చేసి ప్యూరిఫైయర్ను ప్రారంభించారు. అంతేకాక త్వరలో విద్యార్థులందరికి మంచినీళ్లు పట్టుకొనటానికి స్టీల్ వాటర్ బాటిల్స్ ను క్లబ్ తరఫున ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సహాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకున్న తర్వాత విద్యార్థులు కూడా ఇలాంటి సహాయాన్ని చేయాలని అందుకే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ వి ఎన్ గణేష్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా రోటరీ సభ్యులు నాగవసంత కుమార్, శివ శంకర్, మధు, జ్యోతి, బ్రహ్మేంద్ర బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులందరికీ బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. రోటరీ సభ్యులు జ్యోతి పుట్టినరోజు సందర్భంగా పాఠశాల తరపున ఒక మొక్కను కానుకగా అందించారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓసీ అందజేత..

విజయవాడ పశ్చిమ నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) ఎల్ ఓసీ ను 38 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సురభి బాలు, బీజేపీ ఇన్చార్జ్ విశ్వంశెట్టి శ్రీనివాసరావు , కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు.38 వ డివిజన్, రావి చెట్టు సెంటర్ కు చెందిన వీ లీలా కుమారి ( 65) మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో 38 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు తమ్మిన లీలా కరుణాకర్ ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కొరకు దరఖాస్తు చేశారు .మంజూరైన రూ 4 లక్షల 50 వేల ఎల్ ఓ సీను బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు త్వరితగతిన స్పందించి ఎల్ ఓసీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు కూటమి నేతలు , సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. కూటమి



నేతలు బొబ్బిలి లీలా కుమార్,భావిశెట్టి శ్రీనివాస్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు, లలిత తదితరులు పాల్గొన్నారు..

## పాత ఆర్ఆర్ పేటలో బబుల్స్ ద్వారా తాగునీరు పంపిణీ చేయండి

- ప్రతిరోజూ కచ్చితంగా తాగునీటి పరీక్షలు నిర్వహించాలి
- క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ పశ్చిమనవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ అర్బన్ పాత రాజరాజేశ్వరి పేటలో బబుల్స్ ద్వారా శుద్ధమైన తాగునీరు పంపిణీ చేయాలని.. ప్రతిరోజూ కచ్చితంగా తాగునీటి పరీక్షలు నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. గురువారం సాయంత్రం పాతరాజరాజేశ్వరిపేటలో పర్యటించి క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరా నాణ్యతను కమిషనర్ పరిశీలించారు. అక్కడ సరఫరా అవుతున్న తాగునీరు ఎలా ఉందనే దాన్ని స్వయంగా పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి తాగునీటి సరఫరా ఎలా ఉంది, రంగు మారిన నీరు ఏమైనా వస్తుందా? అని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా అయ్యే పైపులైన్లను మార్చి, కొత్త పైపులైన్లు వేసే పనులను పరిశీలించారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారికి పైపులైన్ల ద్వారా తాగునీటి సరఫరా వెంటనే ఆపమని, బబుల్స్ ద్వారా శుద్ధమైన తాగునీటిని పంపిణీ చేయాలని ఆదేశించారు. పాత రాజరాజేశ్వరిపేటలో ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించి, ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్నా వెంటనే నివేదిక ఇవ్వాలని, అక్కడ నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్నా ప్రథమ చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని.. నిర్లక్ష్యం అనేది ఎక్కడా కనిపించకూడదని హెచ్చరించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ మరుపిళ్ల చిట్టి కి ఘన నివాళులు



విజయవాడ పశ్చిమ నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆంధ్రజ్యోతి శ్రీ సర్దార్ మరుపిళ్ళ.అప్పల నరసయ్య పాత్రుడు (చిట్టి గారి)128 వ జయంతి సందర్భంగా గురువారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్ లో ఉన్న సర్దార్ మరుపిళ్ళ చిట్టి పార్కు లో వున్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. 47వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు నాగోతి రామారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు. టిడిపి సీనియర్ నాయకులు గుర్రంకొండ,ఆంధ్రప్రదేశ్ నగరాల కార్పొరేషన్ డైరెక్టర్లు సుకాసి కిరణ్, బెవర సాయిసుధాకర్, బిజెపి సీనియర్ నాయకులు. కొరగింజి భాస్కర్లు పాల్గొన్నారు. అంతేగాకుండా 46వ డివిజన్ అధ్యక్షులు పొతినేడీ లోకేష్. 48 అధ్యక్షుడు బెవర జోగేష్,కట్టా సాంబయ్య, మురికిపూడి కోటేశ్వరరావు, బన్ను శీను,పీతల హరిబాబు, గుర్రం బుడ్డి,వాండ్రాసి బంగార్రాజు, గూడేల ఉమామహేశ్వరావు, నంద సింహాచలం,రాంపిళ్ళ ఆనంద్,సాంబయ్య, పైలా నరసింహారావు, వేసుకోవు ఆనంద్, తదితరులు పాల్గొని చిట్టికి నివాళులు అర్పించారు.

## ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల ‘స్వచ్ఛభారత్’





విజయవాడ పశ్చిమ, నవంబరు 27:(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్ ఎస్ ఎస్ మెగా మెడికల్ క్యాంపులో భాగంగా బుధ, గురు వారం కెబిఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1, 3 విభాగాల ఆధ్వర్యంలో పి.నైనవరం, అంబాపురం గ్రామాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. రెండు గ్రామాల్లో 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక పారిశుధ్య కార్మికులతో సమన్వయం చేసుకుని, రహదారుల్లోని చెత్తను శుభ్రం చేసారు. స్థానికులను కలిసి పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించి, కరపత్రాలు పంచారు. ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.శాంతిబాబు, డి.పవన్ కుమార్, పి.గౌతమీదేవి, నైనవరం పంచాయతీ ప్రెసిడెంట్ బి.సోమయ్య, సెక్రటరీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కేబీఎన్ ప్రతిభ



విజయవాడ పశ్చిమ, నవంబరు 27: (వార్తా ప్రభ ప్రతినిధి)ఈనెల 24న స్థానిక పీబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషులు, మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కేబీఎన్ కళాశాల విద్యార్థులు అనేక పతాకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి తెలియజేశారు. తమ విద్యార్థులు వి.రక్షిత గోల్డ్ మెడల్, బి. సత్య సిల్వర్ మెడల్, ఎం. నందిని బ్రాంజ్ మెడల్, వి. పావని బ్రాంజ్ మెడల్, యు. దీపక్ బ్రాంజ్ మెడల్, సిహెచ్. సిద్విన్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించినట్లు చెప్పారు. త్వరలో మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో జరుగబోయే దక్షిణ, పశ్చిమ భారత స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు రక్షిత ఎంపికైనట్లు చెప్పారు. విజేతలను కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరావును, విద్యార్థులను అభినందించి, సత్కరించారు.

## ప్రజారోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

**ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్**



విజయవాడ పశ్చిమ నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) పేదల ఆరోగ్య సమస్యలను గుర్తించి, సరైన వైద్యం అందించడానికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు.. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ ఓసీ ను కూటమి నేతలతో కలిసి భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు.34 వ డివిజన్ ఖుద్దుస్ నగర్ కు చెందిన ఉమ్మడి గాంధీ ( 54) హృద్రోగం తో బాధపడుతూ మెరుగైన వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 10 లక్షల ఎల్ ఓసీ ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అదేవిధంగా 38 వ డివిజన్ చెందిన కగ్గా నాగేంద్రమ్మ ( 63) క్యాన్సర్ తో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 13 లక్షల 31 వేల ఎల్ ఓసీ ను బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. త్వరితగతిన స్పందించి ఎల్ ఓసీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అడ్డూరి శ్రీరామ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పైలా సురేష్,పచ్చిపులుసు శివప్రసాద్, బెవర మురళి, కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు, అఖిల్ చుండూరు, రిటైర్డ్ ఎస్ ఈ అర్నిపల్లి ఉదయ్ , గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# పేరెంట్, టీచర్స్ సమావేశం నిర్వహించేందుకు సర్వం సిద్ధం.



**మచిలీపట్నం నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వచ్చే డిసెంబర్ నెల 5 వ తేదీన మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల( పేరెంట్ టీచర్స్) సమావేశం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి కోన శశిధర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం ఉదయం రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సచివాలయం నుండి మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా ఈసారి విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం డిసెంబర్ 5వ తేదీన కేవలం ప్రభుత్వ విద్యాసంస్థల్లో మాత్రమే నిర్వహించాలన్నారు.అంతేకాకుండా ఈసారి ఉపాధ్యాయులకు కానీ విద్యార్థుల తల్లిదండ్రులకు గాని ఎలాంటి పోటీలు నిర్వహించరాదన్నారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులను, విద్యార్థుల తల్లిదండ్రులను తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు సంబంధిత విద్యార్థుల హెూలిస్టిక్ కార్డులు, అసెస్మెంట్ పుస్తకాలు, బేస్ లైన్ పరీక్షల నివేదికలు అందజేసి వివరించాలన్నారు. విద్యార్థుల చదువుసంధ్యలను తల్లిదండ్రులకు తెలియజేసి వారి సహకారంతో విద్యార్థులు మరింత బాగా చదువుకునే విధంగా ప్రోత్సాహం అందించాలని కోరాలన్నారు.విద్యాసంస్థల్లో ఎక్కడా కూడా రాజకీయ నాయకుల ఫోటోలు గాని బ్యానర్లు గాని ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల్లోని గ్రంథాలయ పుస్తకాలను, క్రీడా పరికరాలను, జాదుపితార వస్తువులను విద్యార్థుల తల్లిదండ్రులు చూసే విధంగా ప్రదర్శించాలన్నారు. అలాగే విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులను కూడా ప్రదర్శించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలను జిల్లా కలెక్టర్లు సందర్శించినప్పుడు మధ్యాహ్న భోజనంతో పాటు విద్యార్థుల అసెస్మెంట్ పుస్తకాలను కూడా పరిశీలించి బాగా చదువుకునేందుకు తగు సూచనలు ఇవ్వాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొనగా జిల్లా విద్యాధికారి కార్యాలయ పర్యవేక్షకులు పవన్ కుమార్, సమగ్ర శిక్ష కార్యాలయ సీఎంఓ రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ అకాడమిక్ గైడెన్స్ మానిటరింగ్ సెల్ ఇన్చార్జి పి నాగ రవి పాల్గొన్నారు.

## సంఘటన్ శ్రీజన్ అభియాన్ తో కాంగ్రెస్ పార్టీ బలోపేతం




**మచిలీపట్నం నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా హెడ్క్వార్టర్స్ మచిలీపట్నంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం పట్టాభి భవనంలో ఏఐసీసీ సెక్రటరీ కో-ఇంఛార్జ్ ఆఫ్ మహారాష్ట్ర స్టేట్ సంజయ్ దత్ ఏపీసీసీ ఎస్ ఎస్ ఎ అబ్జర్వర్స్ మాజీ ఎమ్మెల్యే ఎలిజా శ్రీపతి ప్రకాశం అర్షద్ లను పెడన ఇంచార్జ్ రాష్ట్ర ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు శొంఠి నాగరాజు గురువారం సత్కరించి స్వాగతం పలికారు. తరువాత కృష్ణా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏడు నియోజకవర్గాల కోఆర్డినేటర్లతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఢిల్లీ నుంచి వచ్చిన పరిశీలకులు కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సంజయ్ దత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలపడే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ బలోపేతానికి అవసరమైన సూచనలు, అభిప్రాయాలు స్వేచ్ఛగా తెలియజేయాలని కోరారు.కార్యకర్తలు తమ-తమ నియోజకవర్గాల్లో జరుగుతున్న కార్యకలాపాలు పార్టీ బలోపేతానికి చేపడుతున్న చర్యలను వివరించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మండలాలు గ్రామాలు మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసి బలం నిరూపించాల్సిన సమయం వచ్చిందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఏడు నియోజకవర్గాల కోఆర్డినేటర్లు మండల అధ్యక్షులు ఆర్గనైజేషన్ చైర్మన్లు మాజీ డీసీసీ అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్లు మాజీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసుభద్ర బలరామ సమేత జగన్నాథ స్వామి దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం.



**మచిలీపట్నం నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జగన్నాథ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయశాఖ నిబంధన మేరకు ఆలయ కార్య నిర్వహణ కార్యదర్శి సభ్యులచే ప్రమాణం చేయించారు. నూతన పాలకవర్గ మండలి సభ్యులు. గంపల దుర్గాభవాని చైర్మన్,సభ్యులు గా దేవగుప్తాపు సత్యవాణి, అడపాల సత్యకుమారి, కూతాడి జయలక్ష్మి , బట్రాజు వెంకట మహాలక్ష్మి, ముత్యాలపల్లి సత్యనారాయణ, కాజా ఫణీంద్ర, బత్తిన అగస్తేశ్వరరావు, తంగిరాల మిధున్ వ్యాస్, బృందావన సుధీర్ బాబుల ప్రమాణ స్వీకారం చేశారు . అనంతరం జరిగిన సభకు మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం జగన్నాధపురం లో కొలువై ఉన్న జగన్నాథ స్వామి దేవస్థానానికి 600 సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు. ద్వాపరయుగంలో శ్రీకృష్ణ పరమాత్మయే కలియుగంలో జగన్నాధుడిగా కొలువై ఉన్నారని, పూరి జగన్నాథ స్వామి పరమాత్మ అవతారమే అని మన మచిలీపట్నంలో జగన్నాథ స్వామి ఉండటం మనందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు ఫౌండేషన్ చైర్మన్ నీలిమ, కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి, ఘంటసాల మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట భవాని, నాగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ లంకిశెట్టినీరజ, జోడు గుడుల దేవస్థాన చైర్మన్ శ్రీ దేవనూరి వీరబాబు, గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్,దూళిపాల శ్రీరామచంద్రమూర్తి, పివి ఫణి కుమార్ పలువురుజనసేన,టిడిపి, బిజెపికూటమి నాయకులువార్డు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ కు జనసేన నాయకుల సత్కారం



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటి నూతన ఇంచార్జ్ కమిషనర్ గా నియమితులైన వెంకటరత్నం ను కొండపల్లి జనసేన నాయకులు గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా పలు ప్రాంతాలలో తాగునీటి సమస్య ఉందని వెంటనే తాత్కాలిక చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా వీధి కుక్కలు పడతాయి ఎక్కువగా ఉందని వాటిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, సెంట్రల్ ఆంధ్రా ప్రచార కమిటీ సభ్యుడు యర్రంశెట్టి నాని, అశోక్ బాబీ, రాగాల నాని,యర్రంశెట్టి సాయి, బొమ్మల రమేష్,కమల్ వెంకటేశ్వరావు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి.

***పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు***
***జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ***



**మచిలీపట్నం నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ యువతకు పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు కృష్ణాజిల్లా అనువైన ప్రాంతమని పేర్కొంటూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో తక్షణ అనుమతులు మంజూరు చేస్తామన్నారు. పరిశ్రమలు పెట్టిన వారికి వివిధ ప్రభుత్వ రాయితీలు కల్పిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బ్యాంకుల వద్ద పెండింగ్ లో ఉన్న పీఎం విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ (పిఎంఈజీపి) పథకాల దరఖాస్తులను తక్షణం పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని చెబుతూ, అదేవిధంగా యూనిట్లు కూడా గ్రౌండ్ అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పిఎంఈజీపి పథకం కింద వచ్చిన 120 దరఖాస్తులకు గానూ కేవలం 30 మంది లబ్ధిదారులకు మాత్రమే రుణాలు మంజూరు చేశారని, వచ్చే సమావేశం నాటికి అవి పెండింగ్లో ఉండకూడదని బ్యాంక్ అధికారులకు చెప్పారు. పరిశ్రమల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబంధించి ఆయా డిపార్ట్మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచిస్తూ, ప్రస్తుతం లీగల్ మెట్రాలజీ 18 దరఖాస్తులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ 14, ఏపీఐఐసీ 13, గ్రౌండ్ వాటర్ 3 దరఖాస్తులు అత్యధికంగా పెండింగ్లో ఉన్నాయని, ఆయా దరఖాస్తులను నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు.జిల్లాలో పరిశ్రమలకు సంబంధించి 26 యూనిట్లకు దాదాపు రూ.4.30 కోట్ల రాయితీలు మంజూరు చేసినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, మార్కెటింగ్ శాఖ ఏడి ఎల్ నిత్యానంద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా పంచాయతీ, డి ఆర్ డి ఏ, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దటమే సీఎం చంద్రబాబు లక్ష్యం - ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**● ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం 51 మంది లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేత ● రూ.32 లక్షలు విలువగల చెక్కులు 51 మంది లబ్ధిదారులకు పంపిణ**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని పేద ప్రజలు ఆరోగ్య విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా వారిని ఆదుకుంటున్నారు. సీఎం చంద్రబాబు ఎపిని అభివృద్ధి పథం వైపు నడిపించటంతోపాటు, రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు.గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో గురువారం సీఎంఆర్ ఎఫ్ కింద మంజూరైన రూ.32 లక్షలు విలువ గల చెక్కులను 51 మంది లబ్ధిదారులకు ఎంపీ కేశినేని శివనాథ్ అందజేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుగుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ అందుకున్న 51 మంది లబ్ధిదారుల్లో తిరువూరు పట్టణానికి చెందిన వారు 8 మంది, విస్సన్నపేట మండలం కు చెందిన వారు 12 మంది, గంపలగూడెం మండలం కు చెందిన వారు 8 మంది, ఎ.కొండూరు మండలం కు చెందిన వారు 8 మంది, విజయవాడ కు చెందిన వారు 15 మంది వున్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో400 మందికి లబ్ధిదారులు రూ 3 కోట్ల 45 లక్షలు సీఎంఆర్ఎఫ్ సహాయం పొందారని ఎంపీ స్పష్టం చేశారు. ఈ చెక్కులు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, కష్టకాలంలో కుటుంబాలకు కొత్త జీవితం అందించేందుకు అండగా నిలుస్తాయి. అనారోగ్య సమస్యలు, ఇతరత్రా అత్యవసరాల సమయంలో ప్రభుత్వ సహాయం ఎంతో పెద్ద తోడ్పాటు అవుతుందన్నారు. ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజల కోసం ఎన్డీయే కూటమి నాయకులు సమర్ధవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎంపీ కేశినేని శివనాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టిడిపి ఎన్టీఆర్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రి శ్రీనివాస చక్రవర్తి, టిడిపి నాయకులు వల్లభనేని నరసింహా చౌదరి, మాదిగాని గురునాథం, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళిత రత్న), విజయవాడ అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఇర్ఫాన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు పెద్ద పీటే

**● మైలవరం నియోజకవర్గం కమిటీలలో సమన్యాయం ● టీడీపీ కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్ష పదవికి కాపులకు దక్కే ఛాన్స్ ● జి కొండూరు గౌడ సామాజిక వర్గానికి దక్కటంతో కాపు వైపు అధిష్టానం మొగ్గు ● వసంత చాణిక్యంతో టిడిపిలో నయా జోష్**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 (వార్తా ప్రభ ప్రతినిధి):** అన్ని వర్గాలకు పెద్ద పీట వేస్తూ సమన్యాయం పాటిస్తూ మైలవరం నియోజకవర్గం టిడిపిలో నయా జోష్ నింపుతున్నారు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్. ఇప్పటికే పూర్తయిన మైలవరం నియోజకవర్గంలోని ఐదు మండలాల కమిటీలలో సామాజిక న్యాయం పాటించి అధ్యక్షులను ఎంపిక చేశారు. మిగిలిన కొండపల్లి పట్టణ అధ్యక్షుడి నియామకం విషయంలో కూడా ఎమ్మెల్యే సామాజిక న్యాయం పాటించినట్లు సమాచారం. నియోజకవర్గ కేంద్రమైన మైలవరం మండల టీడీపీ అధ్యక్షుడిగా బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన జానబోయిన గోపాల స్వామి, రెడ్డిగూడెం మండల టీడీపీ అధ్యక్షుడిగా ఓసీ రెడ్డి సామాజికవర్గానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి, జి.కొండూరు మండల టీడీపీ అధ్యక్షుడిగా బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన వేములకొండ వెంకటేశ్వరరావు, ఇబ్రహీంపట్నం మండల టీడీపీ అధ్యక్షుడిగా ఓసీ కమ్మ సామాజిక వర్గానికి చెందిన పెదర్ల రవి, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడిగా మందా మురళీ మోహన్ లను ఎంపిక చేసి తనదైన ముద్ర వేశారు ఎమ్మెల్యే వసంత. ఇక కొండపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడి ఎన్నికపై ఎప్పటి నుంచో ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ పదవి కోసం పోటీ తీవ్రంగా ఉండటంతో అన్ని మండలాల అధ్యక్షులను ప్రకటించి పట్టణ అధ్యక్షుడిని ప్రకటించలేదు. సామాజికవర్గ సమీకరణాలు, ఇతర అంశాలు, పరిస్థితులను పరిశీలించి పట్టణ అధ్యక్ష పదవిని ఓసీ కాపు సామాజిక వర్గానికి కేటాయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. బీసీ యాదవ, గౌడ సామాజిక వర్గాలకు రెండు, ఓసీ కమ్మ, రెడ్డి సామాజిక వర్గాలకు రెండు, ఎస్సీ సామాజిక వర్గానికి ఒకటి కేటాయించిన ఎమ్మెల్యే ఇప్పుడు కాపులకు అధ్యక్ష పదవి కేటాయించి న్యాయం చేస్తున్నారని తెలిసింది.

## నెల్లూరు వారి పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



**కనిగిరి నవంబర్ 27 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండల విశ్రాంత ఉపాధ్యాయులు నెల్లూరు నరసింహారావు కుమారులు పామూరు పట్టణ ప్రముఖ డెంటల్ డాక్టర్ నెల్లూరి రవిబాబు ధర్మపత్ని శ్రీమతి సుభద్ర దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి మానస పుష్పాలంకరణ వేడుకలు పామూరు పట్టణంలోని సత్య దేవుని కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పుష్పాలంకరణ వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామి రెడ్డి పాల్గొని చిరంజీవి మానసను అక్షింతలతో ఆశీర్వదించి దీర్ఘాయుష్యం భవ అని దీవించారు. ఈ పుష్పాలంకరణ వేడుకలలో పామూరు ప్రముఖ వైద్య నిపుణులు, ఉపాధ్యాయులు, కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, పామూరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తిరి వీధి జనార్ధన్ రావు, శ్రీ మదన వేణుగోపాలస్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ బండ్ల నారాయణ, పామూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు ఖాజా రహమతుల్లా, టిడిపి నాయకులు ఫత్తు మస్తాన్, డివి పాలెం హజరత్, గద్దె సుధాకర్ అండ్ బ్రదర్స్ , రిటైర్డ్ ఆర్ ఐ ఎన్ నాగేశ్వరరావు, పలువురు రాజకీయ ప్రముఖులు,మిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని చిరంజీవి మానసను అక్షింతలతో ఆశీర్వదించారు.

## మల్లెబోయిన కుటుంబానికి ఉగ్ర, దారపనేని సంతాపం



**కనిగిరి నవంబర్ 27 వార్తా ప్రభ ప్రతినిధి** మా మిత్రుడు, నా శ్రేయోభిలాషి అయిన పామూరు మండల తిరగల దిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య గారి కుమారుడు మల్లెబోయిన కిషోర్ యాదవ్(30) సంవత్సరాలు గుండెపోటుతో చిన్న వయసులో ఆకస్మికంగా మరణించడం తీవ్ర విచారకరం అని, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తెలియజేశారు. యువ నాయకుడిగా అందరి మనసు గెలుచుకున్న కిషోర్ యాదవ్ అకాల మరణం ఎంత పెద్ద నష్టమో మాటల్లో చెప్పలేనిదని ఉగ్ర, చంద్రశేఖర్ అన్నారు. కిషోర్ సేవా భావం, అందరితో మెలిగిన తీరు పార్టీ నిబద్ధత ఇలాంటి గుణాలు ఉన్న యువకుడిని ఇలా కోల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మల్లెబోయిన కుటుంబం మా కుటుంబానికి ఎంతో సన్నిహితం. ఈ విషయంలో నేను వ్యక్తిగతంగా తీవ్రంగా మానసిక వేదనకు గురయ్యాను. వారి కుటుంబ సభ్యులందరికీ నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. దేవుడు వారికి మనో ధైర్యం ఇవ్వాలి అని ఉగ్ర నరసింహారెడ్డి, దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## విద్యార్థి దశలో ఆరోగ్యంపై అవగాహన అవసరం






**విజయవాడ పశ్చిమ నవంబర్ 27 (వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థి దశలో ఆరోగ్యంపై అవగాహన అవసరం అని జీఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్.వి.ఎన్. గణేష్ అన్నారు. విద్యాధరపురం లేబరుకాలనీలోని జీఎస్ఆర్మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో ప్రముఖ దినపత్రిక ఈనాడు ఆధ్వర్యంలో భవానీ హాస్పిటల్స్' గురువారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో డాక్టరు పలువురు విద్యార్థులకు వైద్యపరీక్షలు చేశారు. ఈసందర్భంగా పాఠశాల ఇన్చార్జిప్రధానోపాధ్యాయులు గణేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి మంచి అలవాట్లు, ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పేదవిద్యార్థులకు ఉచితం వైద్య సేవలు అందించేందుకు,సేవాసంస్థలు ముందుకు రావడం ప్రశసంనీయమన్నారు. వైద్యురాలు సుజిత మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి అలవాట్లను పెంచుకుంటే వారు ఉన్నత స్థితికి చేరతారన్నారు. మంచి అలవాట్లతోఆత్మస్థైర్యంతోపాటు ఆరోగ్యం ఏవిధంగా పెంపొందుతుందో తెలియ జేశారు. విద్యార్థులు ఎదుగుతున్న క్రమంలో వచ్చే మార్పులు, ఆరోగ్యం పట్ల అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమెవివరించారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భవానీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ వి. చంద్రశేఖర్, చీఫ్ హాస్పిటల్ఎడ్మినిస్ట్రేటర్ పి. దిలీప్, సిబ్బంది దయానా, ప్రియ, సింధు పాల్గొన్నారు.

# బూడిద కాసుల కక్కుర్తికి ప్రజల ప్రాణాలు బలి

**బూడిద రవాణా ను అడ్డుకున్న బాధిత గ్రామాల ప్రజలు**
**బూడిద పరిష్కారం చూపేవరకు రవాణా సాగనివ్వం**




**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 (వార్తా ప్రభ ప్రతినిధి):** బూడిద కాలుష్య సమస్యను పరిష్కరించే వరకు బూడిద లోడింగ్ జరగనివ్వమని స్థానికులు హెచ్చరించారు. బూడిద రవాణా లారీల నుంచి రోడ్డుపై బూడిద కుప్పగా పడుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆగ్రహం చెందిన స్థానికులు ఇబ్రహీంపట్నం ఖిల్లా రోడ్డులో బూడిద లారీలను గురువారం అడ్డుకుని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు రావి ఫణి మాట్లాడుతూ బూడిద కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్టీటీపీఎస్ యాజమాన్యం మొబైల్ పెట్రోలింగ్ ఏర్పాటు చేసి బూడిద లారీలు రోడ్లపై నిలుపకుండా చూడాలని, ప్రజారోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయకపోవడంతో చర్మ వ్యాధులు, కిడ్నీ, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రూ.కోట్లు గడిస్తున్న కాంట్రాక్టర్ నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీటీపీఎస్ అధికారులు బూడిద కాంట్రాక్టర్ పై నెట్టేసి తప్పించుకోవడం తగదన్నారు. కాంట్రాక్టర్ కు దోపిడీ తప్ప స్థానిక ప్రజల ప్రాణాలు పట్టడం లేదని విమర్శించారు. బూడిద సమస్యకు పరిష్కారం చూపి లోడింగ్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు సీపీఎం పట్టణ కార్యదర్శి మహేష్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు గాంధీ, పశ్చిమ ఇబ్రహీంపట్నం వాసులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి నివాళులర్పిండచిన బీసీ నాయకులు



**కైకలూరు నవంబర్ 27 (వార్తా ప్రభ)** కైకలూరులో బీసీ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తెలుగుదేశం పార్టీ నాయకుడు బూరుబోయిన శ్రీనివాసరావు (బీఎస్ఆర్), రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజి), గంగునేని వరప్రసాద్, కైకలూరు నియోజకవర్గ బీసీ నాయకులు మరియు పలువురు పాల్గొన్నారు.మహాత్మా పూలే సేవలు, సమానత్వం కోసం చేసిన పోరాటం, సామాజిక న్యాయం పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని నాయకులు స్మరించుకున్నారు. ఆయన ఆదర్శాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయన్నారు.కైకలూరులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్ష్మీ సెల్ పాయింట్ ప్రారంభించిన వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ.



**కైకలూరు నవంబర్ 27 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు మండలం,కైకలూరు గాంధీ బొమ్మ సెంటర్‌లోని లక్ష్మీ సెల్ పాయింట్‌ను కైకలూరు మండలం ఉపాధ్యక్షుడు మంగినేని రామకృష్ణ, జనసేన నాయకులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దుకాణ ప్రొప్రైటర్ వాస విఠల్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన మంగినేని రామకృష్ణ, జనసేన నాయకులుకైకలూరు నియోజకవర్గంలోని సెల్‌ఫోన్ వినియోగదారులకు తక్కువ లాభాలతో నాణ్యమైన సేవలు అందిస్తూ, ప్రతి కస్టమర్‌కు మెరుగైన సపోర్ట్ ఇవ్వాలని సూచించారు. కొత్తగా ప్రారంభమైన లక్ష్మీ సెల్ పాయింట్ నియోజకవర్గ ప్రజలకు ఉపయోగకరంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి కైకలూరు ప్రాంత ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# అధికార అహంకారంతో దిష్టిబొమ్మ దహనం!!

- సవాలుకు సమాధానం చెప్పే దమ్ముందా
- హరీష్ రావు మాటలు వక్రీకరిస్తే సహించేది లేదు
- స్థాయిని మించి మాట్లాడితే తగిన శాస్తి చేస్తాం
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**మాజీమంత్రి హరీష్ రావు సవాలుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు సమాధానం చెప్పే దమ్ముందా అని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేసిన నేపథ్యంలో గోదావరిఖని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో మాజీ ఎమ్మెల్యే తన అనుచరులతో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చందర్ మీడియాతో మాట్లాడుతూ...... కనీస ఆలోచనలు లేకుండా అతి తక్కువ ధరలో ఎన్టిపిసి నాణ్యమైన కరెంటు అందిస్తానంటే ఒప్పుకోక సుమారు 11 వేల కోట్ల రూపాయలతో ఎనిమిది వందల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదు అని అన్నారు. ఇలాంటి నిర్మాణానికి సుమారు 6 నుంచి ఏడు సంవత్సరాల సమయం పడుతుంది అని అప్పుడు ఒక్కో యూనిట్ కాస్ట్ ఎనిమిది రూపాయలు వరకు పడుతుంది అని మాజీ మంత్రి హరీష్ రావు క్లుప్తంగా వివరించడం జీర్ణించుకోలేని రామగుండం గోదావరిఖని కాంగ్రెస్ పార్టీ నాయకులు తన దిష్టిబొమ్మ దహనం చేయడం సిగ్గుచేటని, అక్కసు వెల్లగక్కే ప్రయత్నం అని అన్నారు. స్థానిక నాయకులు స్థాయిని మించి మాట్లాడితే తగిన శాస్తి చేస్తాం అని హెచ్చరించారు. కోరుకంటి చందర్ తో కలిసి ఫిర్యాదు చేసిన వారిలో కుమ్మరి శ్రీనివాస్, భాస్కర్, కృష్ణవేణి, అంజలి, విజయ, వేణు, దేవరాజ్, తిరుపతి, శ్రీనివాస్, మారుతి, సదానందం, సంధ్యారెడ్డి తదితరులు ఉన్నారు.

# ముగిసిన షష్టి దివ్య కళ్యాణ మహొత్సవాలు.



**మోపిదేవి: అవనిగడ్డ: నవంబర్ 27(వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి దివ్య కళ్యాణ మహొత్సవాలు గురువారం ముగిశాయి.మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన ఉత్సవాలు కళ్యాణ మూర్తుల గ్రామోత్సవంతో ముగిశాయి.ఉత్సవాలలో చివరి రోజైన గురువారం ఉదయం 6 గంటలకు ప్రాతః కాలార్చనలు, గోపూజ, నిత్యహొమము, బలిహరణ. పంచామృతస్నపన, వసంతోత్సవము మహా పూర్ణాహుతి తదితర వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం శేష వాహనం పై శ్రీ స్వామి వారి గ్రామోత్సవము (రావివారిపాలెం గ్రామము వరకు) సాంప్రదాయబద్ధంగా జరిపారు.ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు పర్యవేక్షణలో,ఆలయ సూపరింటెండెంట్ అచ్యుత మధుసూదనరావు నేతృత్వంలో ఆలయ అర్చకులు, సిబ్బంది కార్యక్రమాలను నిర్వహించారు.

# అర్హత కలిగిన వారు గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు

**గృహ నిర్మాణం విషయంలో అవకతోకలకు పాల్పడితే చర్యలు తప్పవు**
**హౌసింగ్ ఇన్చార్జి ఇ.డి ఇ లక్ష్మోజి నాయక్**



**నందిగామ నవంబర్ 27 (వార్త ప్రభ):** గృహ నిర్మాణ శాఖ సంబంధించిన ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు ఆయా వార్డు గ్రామ సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవా లని హౌసింగ్ ఇంచార్జి ఇ,డి. ఇ లక్ష్మోజి నాయక్ తెలిపారు. గురువారం స్థానిక గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గ లలో ప్రభుత్వం ఆదేశాలతో ఆయా మండలాల్లో జరిగే గృహ నిర్మాణ పనుల పై క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్తున్నానని, ఆయా ప్రాంతాల్లో ఫీల్డ్ వర్క్ పై ఏం జరుగుతుందో తెలుసుకొని సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఆయా ప్రాంతాల్లో సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారం చేస్తూ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్టు ఆయన తెలిపారు.ఇటీవల పలువురు సోషల్ మీడియా వ్యక్తులు హౌసింగ్ డిఇ ఇన్చార్జి బాధ్యతలపై పలు గ్రామాలలో జరిగే పనులు పరిశీలనకు వెళ్ళినప్పుడు కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు తీసి వాస్తవాలు తెలుసుకోకుండా అసత్యపు ఆరోపణలు చేస్తూ వార్తల రాయటం పై ఒకంత బాధాకరంగా ఉన్నదని తన ఆవేదనను వ్యక్తపరిచారు.సొంత నివాస స్థలం కలిగి ఉండి పక్కా గృహాలు లేని వారికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క పక్కా గృహాలు నిర్మాణాల కొరకు నందిగాం డివిజన్ పరిధిలో లబ్ధిదారులు ఎవరైనా ఉంటే ఈ నెల 30వ తారీకు లోపు మీకు సంబంధించిన సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.గతంలో గృహ నిర్మాణ విషయంలో బిల్లులు చేయిస్తామని కానీ ప్రస్తుత గృహ నిర్మాణాల కొరకు అనుమతులు ఇప్పిస్తామని గాని ఎవరైనా లబ్ధిదారుల దగ్గర అవకతోకలకు పాల్పడినట్లయితే అట్టి సమాచారం ఇవ్వాలని కోరారు. గృహ నిర్మాణ సంస్థలో ఏడు మండలాల్లో అధికారులు గానీ క్రింది స్థాయి సిబ్బంది గానీ లబ్ధిదారుల దగ్గర నుండి ఎలాంటి ప్రతిఫలాలు ఆశించకుండా పనిచేస్తున్నామని తెలిపారు. ఎవరైనా అవతవకలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.ఇప్పటివరకు నందిగామ డివిజన్ పరిధిలో 3438 మంది గృహ నిర్మాణాల కోసం అర్జీ పెట్టుకున్నారని డి ఈ లక్ష్మోజి నాయక్ తెలిపారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరు గృహ నిర్మాణాల కోసం ఆయా గ్రామాలలోని సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.

# అంది వచ్చిన అవకాశాలతో అభివృద్ధి దిశగా దివ్యాంగులు - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):** దివ్యాంగులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ముందుకు రావాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. డిసెంబర్ 3న జరగనున్న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా, జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో డిఎన్ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో గురువారం పారా క్రీడల పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ అవగాహన నడకను ప్రారంభించి, బధిర విద్యార్థులతో కలిసి ముందుకు సాగారు. అనంతరం క్రికెట్ ఆడుతూ విద్యార్థులను ప్రోత్సహించారు. బ్యాటింగ్, బౌలింగ్ చేసారు. నాగరాణి మాట్లాడుతూ దివ్యాంగులు ఏ రంగంలోనైనా తక్కువతనంగా భావించకూడదన్నారు. మీరు ఇతరుల కంటే ఎక్కువ సామర్థ్యం కలిగివుంటారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాల ద్వారా దివ్యాంగుల అభివృద్ధికి సహాయం చేస్తున్నాయని తెలిపారు.పారా క్రీడల లక్ష్యం దివ్యాంగుల హక్కులు, శ్రేయస్సును ప్రచారం చేయడం, సమాజంలో సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించడం కాగా పోటీలలో బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్, క్రికెట్, 100 మీటర్ల పరుగు, షాట్ పుట్ ఉన్నాయి. వివిధ బధిర పాఠశాలల నుండి సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎం.మోహన్ దాస్, డిఎన్ఆర్ కళాశాల విసీ గోకరాజు పాండురంగరాజు, సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ, రామకృష్ణంరాజు, పిడి బి.వి నరసింహారాజు, పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.

# నూతన వస్త్ర బహూకరణ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కైకలూరు, నవంబర్ 27 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ఈ రోజు మధ్యాహ్నం కుందేటి ఆదాము ఆహ్వానం మేరకు కైకలూరు సీతారామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన, ఆదాము కుమార్తెలైన చి. రక్షిత, లెహన్యలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి ఎండి. గాలిబ్ బాబు, కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాంబాబు (రాము), కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షులు సమయం రామాంజనేయులు (అంజి), ఉండ్రమట్ల ఏసు కుమార్, కైకలూరు మండల యువజన విభాగ అధ్యక్షులు ఫిర్దోస్ ఖాన్, మడక శీను, సిద్ధబత్తిన శ్రీరామమూర్తి, కన్నా బాబు, బోను ప్రకాష్, పత్తి శీను, ఓగంటి రామకృష్ణ, వేల్పూరి శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

# వైభవంగా మాస్టర్ ఓరియంటేషన్ కాంపిటేషన్

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న కూటమి పార్టీ సీనియర్ నాయకులు సత్యం, డీస్పీ రఘువీర్**




**రామచంద్రపురం, నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):** నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిర్వహించే మాస్టర్ ఓరియంటేషన్ కాంపిటేషన్ అమలాపురం జోన్ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో భాగంగా స్థానిక రామచంద్రపురం నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ పి .సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సభలో ప్రిన్సిపల్ బోస్ మాట్లాడుతూ మాస్టర్ ఓరియంటేషన్ కాంపిటేషన్ వక్తృత్వ పోటీలో విద్యార్థులు తమ వాక్చాతుర్యము, ప్రజెంటేషన్ నైపుణ్యాలను ప్రదర్శించారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి రఘువీర్, డాక్టర్. జి. గిరి బాల ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సభను ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల కమ్యూనికేషన్, స్పీకింగ్ నైపుణ్యాలకు ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు తమ వక్తృత్వ నైపుణ్యాలను ప్రదర్శించడం తోపాటుగా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అనంతరం అమలాపురం జోన్ నారాయణ గ్రూప్ స్కూల్స్ ఏ.జీ.ఎం ఎన్ .శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా నేటి సమాజంలో విద్యార్థుల్లో ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్స్ డెవలప్మెంట్ కు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం జోన్ నారాయణ గ్రూప్ ప్రిన్సిపల్స్, రీజనల్ ఇన్చార్జెస్, సాఫ్ట్ స్కిల్ హెచ్.ఓ.డి వేదావతి , జోనల్ కోఆర్డినేటర్స్, ప్రిన్సిపల్స్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాల్యవివాహ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం



**కోడూరు,నవంబర్ 27(వార్తా ప్రభ) :** బాల్యవివాహ నిర్మూలనే భారత ప్రభుత్వ లక్ష్యమని వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ ఉషారాణి తెలిపారు. గురువారం బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమం ప్రారంభించి ఒక్క సంవత్సరం పూర్తయిన సందర్భంగా కోడూరు శివారు స్వతంత్ర పురం జిల్లా పరిషత్ పాఠశాల నందు విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల జరుగు నష్టాల గురించి వివరించి విద్యార్థినిలతో ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడూరు ఎస్సై చాణక్య, సిహెచ్ స్వాతి, భవాని, పాఠశాల హెచ్ఎం ఉమామహేశ్వరరావు,మహిళ పోలీసులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సమావేశం



**తిరువూరు టౌన్..నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏఐసీసీ సభ్యులు ఎన్టీఆర్ జిల్లా పరిశీలకులు రాజ్యసభ సభ్యులు నీరజ్ డాంగీ ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం చేపట్టవలసిన కార్యక్రమాల గురించి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో చర్చించారు..కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీని ఎన్నుకోవడం కొరకు నాయకుల వద్ద నుండి అభిప్రాయ సేకరణ చేసిన అధిష్టానం..రానున్న రోజుల్లో జరిగే ఎన్నికలలో జిల్లా నాయకత్వం సూచించిన వ్యక్తులు పోటీ చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కొరివి వినయ్ కుమార్ జేష్ట సతీష్ బాబు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పరసా రాజీవ్ రతన్ బొర్రా కిరణ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాష్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లమోలు శ్రీనివాసరావు గంజా కృష్ణమోహన్ జీడిమళ్ళ బాలు కుంచం చంద్రరావు గంధం శ్రీనివాసరావు ఉప్పలపాటి లక్ష్మీ దాస్ జీవన్ బాబు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

# క్రైస్తవుల పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మాదిరెడ్డి విజయ్ పై ఫిర్యాదు.



**మచిలీపట్నం నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని బస్టాండ్ సెంటర్ లో బ్యానర్ ఏర్పాటు చేశారు. ఈ బ్యానర్ పై బుధవారం రాత్రి సోషల్ మీడియాలో క్రైస్తవుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాదిరెడ్డి విజయ్ పై గురువారం చిలకలపూడి పోలీస్ స్టేషన్ లో క్రైస్తవ సంఘాలు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై కేసు నమోదు చేసి డి.ఎస్.పి రాజా దర్యాప్తు చేస్తున్నారు. మత సంబంధమైన వాటిపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి రాజా హెచ్చరించారు.

# కోడూరులో మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన జనసేన పార్టీ నాయకులు**



**కోడూరు,నవంబర్27( వార్తా ప్రభ) :**ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు గురువారం కోడూరు ప్రధాన సెంటర్లో ఘనంగా జరిగాయి. మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి వి.కొత్తపాలెం పిఏసిఎస్ చైర్మన్ రేపల్లె.పిచ్చేశ్వరరావు, సాలెంపాలెం నీటి సంఘం అధ్యక్షులు బడే భవన్నారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోడూరు పిఏసిఎస్ అధ్యక్షులు పూతబోయిన కరుణ కుమార్, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, లింగారెడ్డిపాలెం పిఏసిఎస్ మాజీ చైర్మన్ కడవకొల్లు శ్రీనివాసరావు, మరియు పలువురు జనసేన పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పన వీడు హైస్కూల్ కు గ్యాస్ పోయ్యి అందజేత



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 27(వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవిడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని తోట పుష్పావతి పాఠశాలకు గ్యాస్ పొయ్యి కొరత ఉందని తెలియజేయగా ఏలూరు పార్లమెంట్ టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు వడ్డీ వాసవి అక్క విజయలక్ష్మి జ్ఞాపకార్థం అల్లుడు కడిమి సాంబశివరావు ,విద్యార్థుల సౌకర్యార్థం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ పరమేశ్వరి కి గ్యాస్ పోయ్యి ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మొగంటి లక్ష్మీ దుర్గ, అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ పావులూరు రామారావు, గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు బెక్కం శ్రీనివాసరావు, కూటమి నాయకులు గరికిపాటి చంటి తదితరులు పాల్గొన్నారు.

### తనిఖీలు నిర్వహించిన ఎమ్ ఆర్ ఓ- కే లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో ఎం ఆర్ ఓ కే లక్ష్మీ కళ్యాణి పలు తనిఖీలు నిర్వహించారు. మెడికల్ షాపులు ,పెట్రోల్ బంక్,రేషన్ షాపులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిటి నాగరాజు, ఆర్ ఐ సుజాత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న బి.సి.నేత "బేరి"

● పెద్ద ఎత్తున పాల్గొన్న బిసి నాయకులు, కార్యకర్తలు అభిమానులు





**హైదరాబాద్,నవంబర్ 27 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ ని స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ తన చాంబర్ లో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. స్పీకర్ చాంబర్ లో రాజ్యసభ సభ్యులు ఏం. అనిల్ కుమార్ యాదవ్,మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మంత్రులు శ్రీధర్ బాబు, అజహారుద్దీన్ మరియు నగర ప్రముఖులు శ్రీ చిన్న శ్రీశైలం యాదవ్ సమక్షంలో నవీన్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. .అనేక మంది ప్రజానీకం, అభిమానుల మధ్య ప్రమాణ-స్వీకారం కు వెళ్లిన నవీన్ కుమార్ యాదవ్ అభిమానుల ఉద్దేశించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ నాపై విశ్వాసంతో , నమ్మకంగా అత్యధిక భారీమెజార్టీతో గెలిపించినందుకు జూబ్లీహిల్స్ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ జూబ్లీహిల్స్ ప్రజానీకానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అభివృద్ధి ఏ రకంగా జరగాలో అందరి ప్రజలతో చర్చించుకుంటూ పెద్దల సహకారంతో సేవా భావంతో ముఖ్యంగా పేదలకు దగ్గరగా వెళ్లి సేవ చేస్తానని ప్రమాణ పూర్వకంగా తెలియజేయడం జరిగింది. .ఈ కార్యక్రమంలో పెద్దలు, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు భూమన్న శుభాకాంక్షలు తెలియజేస్తూ నవీన్ ఆశీర్వదించడం జరిగింది. . ముఖ్యంగా అసెంబ్లీ నుండి గాంధీభవన్ వరకు జరిగిన ఊరేగింపులో అన్ని బీసీ సంఘాలు, బిసి కుల సంఘాలు వారితో పాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ బీసీలందరినీ కూడా పరిగణలోకి తీసుకోవాలని గాంధీ భవన్ లోకి పంపించడం జరిగింది. కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ కార్యాలయ ప్రాంగణమంతా బాణసంచా పటాకాలు కాలుస్తూ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని గాంధీభవన్లోకి ఆహ్వానించడం గొప్ప విశేషం. బీసీ నాయకులంతా జూబ్లీహిల్స్ లో మా బీసీ నాయకుడు, ముద్దుబిడ్డ నవీన్ యాదవ్ గెలుపు బీసీలకు ఊపు ఉత్సవాన్ని ఇచ్చిందని కొనియాడుతూ, బీసీ లో ఐక్యత వర్ధిల్లాలి బీసీల ఉద్యమం విజయవంతం కావాలి జై బీసీ బీసీల రాజ్యం కావాలి బహుజన రాజ్యమే ముఖ్య ఉద్దేశంతో ముందుకు.... ముందుకు ...గట్టి నినాదాలతో జై కొడుతూ అభినందిస్తూ నవీన్ యాదవ్ కు అందరూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. గాంధీభవన్ ప్రాంగణమంతా బీసీ జిందాబాద్.. నవీన్ యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలి.. బీసీల రాజ్యమే ఏకైక మార్గం. ఏకైక బాట.. అని ప్రతి ఒక్కరు నినదించడం కన్నుల పండుగలాగ కనబడింది. ఇందులో బీసీ ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ముదిరాజ్ హరికృష్ణ చారి, కనక చారి , రాజు బట్రాజు, కె.పి.హెచ్.పి.నాగరాజు బృందం, అనేక మంది బీసీ నాయకులు వెంకటయ్య, చేవెళ్ల కృష్ణ యాదవ్, కందాడ ఎంపీపీ రవీందర్ యాదవ్, శ్రీపురం హరికృష్ణ చారి, బిసి సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ, బటరాజుల సంఘం బంటు రాజు వెంకటసుబ్బయ్య మరియు అభిమానులు పాల్గొని ప్రమాణ స్వీకార ఊరేగింపు జయప్రదం చేయడం జరిగింది.

# 2047 సంవత్సరం నాటికి తలసరి ఆదాయం రూ 55 లక్షలు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం..

● రూ 48.50 లక్షలుతో ప్రభుత్వ భవనాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు. ● ప్రజా ధర్బార్ పిజిఆర్ యస్ వచ్చిన ప్రతి అర్జీని నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి ● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...





**ఏలూరు/నూజివీడు,నవంబర్ 27 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం, నూజివీడు యంపిడివో కార్యాలయ ప్రాంగణం లో గురువారం రూ 20 లక్షలుతో ఆధునికరించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రారంభోత్సవం, రూ 25 లక్షలుతో సమావేశ మందిరంకు శంకుస్థాపన, రూ 3.50 లక్షలతో నియోజకవర్గ అబివృద్ధి - ప్రణాళిక కార్యాలయం ప్రారంభోత్సవాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ అభివృద్ధి - ప్రణాళిక కార్యాలయంలో ఆంధ్ర 2047 యాక్షన్ ప్లాన్, ప్రజా ధర్బార్ పిజిఆర్ యస్ అర్జీలుపై సంబంధిత అధికారులతో మంత్రి కొలుసు పార్థసారథి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ను 2047 నాటికి దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలబెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్న "స్వర్ణ ఆంధ్ర ఏ 2047" అనే ప్రభుత్వ దార్శనికతను అమలు చెయ్యడానికి ఉద్దేశించిన ప్రణాళిక అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ స్థాయిలో "విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్" కార్యాలయాలను ఏర్పాటు చేశామని, ఈ ప్రణాళిక ఆర్థికాభివృద్ధి, పర్యావరణ స్థిరత్వం, సామాజిక పురోగతి మరియు సుపరిపాలన వంటి వాటిపై దృష్టి సారిస్తుందని తెలిపారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, తలసరి ఆదాయాన్ని 55 లక్షలకు పెంచడం ప్రధాన లక్ష్యం అన్నారు. నియోజకవర్గ స్థాయిలో అమలును పర్యవేక్షించడానికి మరియు పురోగతిని ట్రాక్ చేయడానికి "విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్" లను ఏర్పాటు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలతో సమన్వయం చేయడం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించడం జరుగుతుందన్నారు. రాబోయే తరాలు వారికి జీవన ప్రమాణాలు విద్య, వైద్యం, స్కిల్ డెవలప్మెంటు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించడానికి ముందుగానే ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయం, త్రాగునీరు, సాగునీరు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. మన భూములు ప్రాణపదంగా చూసుకుంటామని ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లు ఉంటేనే మనకు ఉపయోగ పడతాయని అన్నారు. వారం వారం ప్రజా ధర్బార్ నిర్వహిస్తామని, ప్రజలు నుండి వచ్చిన ప్రతి అర్జీకి నిర్ణీత సమయంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. 60 రోజులు దాటినను పరిష్కారం కాకపోతే నేను స్వయంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కా రం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమాలలో జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, డియల్డివో పి.వెంకటరత్నం, తహశీల్దారు జి.బద్రు, యంపిడివో సి.హెచ్. రాఘవేంద్ర నాథ్, వివిధ శాఖలు అధికారులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని భవిష్యత్ తరాలకు అందజేసే బాధ్యత ఉపాధ్యాయ సమాజానిదే

-రాష్ట్ర అధ్యక్షులు డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి. శీను



**విజయవాడ సెంట్రల్,నవంబర్ 27 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజాస్వామిక భావజాల సిద్ధాంతాల భావజాలాన్ని భవిష్యత్ తరాలకు అందజేసే బాధ్యత ఉపాధ్యాయ సమాజానిదేనని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను అన్నారు. డెమొక్రటిక్ పిఆర్టియు నందిగామ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనా సాగరంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ ప్రతి మండలంలో విద్యాసంబంధమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి విద్యార్థుల జ్ఞాన వికాసానికి కృషి చేస్తున్నారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ డెమొక్రటిక్ పిఆర్టియు వంటి ఉపాధ్యాయ సంఘాలు ఒక ప్రక్క ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తూ మరో ప్రక్క ప్రభుత్వ పాఠశాలల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం నిజంగా అభినందనీయమన్నారు. భారత రాజ్యాంగంపై నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన 21 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెడల్ బహుమతులు మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు రాజ్యాంగ ప్రవేశిక జ్ఞాపిక లను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. డెమొక్రటిక్ పి ఆర్ టి యు నందిగామ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దారెల్లి రమేష్ యడం శ్రీనివాసరావు సనక పవన్ కుమార్. హితవరులు సనకా పవన్ కుమార్ రాష్ట్ర కౌన్సిలర్ ఈ. రవి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# సిబిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా "జాతీయ రాజ్యాంగ దినోత్సవం" నిర్వహణ









**కాకినాడ,నవంబర్ 27 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వ సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిఎస్), కాకినాడ ఫీల్డ్ ఆఫీస్ , రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లా - సంయుక్తంగా గురువారం 76వ జాతీయ రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది మేధావులు, ప్రముఖులు, న్యాయవాదులు పాల్గొని రాజ్యాంగ విలువలు, ప్రాముఖ్యతల గురించి విద్యార్థులకు అనేక విషయాలు తెలియజేశారు. కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై. సుబ్రహ్మణ్యం ముఖ్యోపన్యాసం చేశారు. ఎంత గొప్ప రాజ్యాంగం అయిన దాని విజయం అమలు చేసే వారిపై ఆధారపడి ఉంటుందన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాటలను ఉటంకించారు. విద్యార్థులకు న్యాయవాద వృత్తి, పౌరులకు రాజ్యాంగం అందించిన విలువైన హక్కులపై మాట్లాడారు. నేటి న్యాయవిద్యా విద్యార్థులు.. రానున్న రోజుల్లో కేవలం న్యాయవాదులు మాత్రమే కాదని, రాజ్యాంగ ధర్మకర్తలు అని గుర్తుచేశారు. సమాజంలో ఎంతో మంది, ఎన్నో రకాలుగా అన్యాయానికి గురవుతుంటారని, వారికి అండగా ఉండేందుకే.. రాజ్యాంగం అనేక అవకాశాల్ని కల్పించిందన్నారు. భూమిని కోల్పోతున్న రైతుల కోసం ఆర్టికల్ 300ఏ, భయం కారణంగా నిశ్శబ్దంగా ఉన్న పౌరుల కోసం ఆర్టికల్ 19(1)(ఏ), విద్యకు నోచుకోని బాలల కోసం ఆర్టికల్ 21ఏ రక్షణగా ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. న్యాయవాదులుగా గెలిచిన కేసుల సంఖ్యను బట్టి కాదని, ఎలాంటి సమస్యలపై పోరాడారనే దాన్ని బట్టి చరిత్ర గుర్తిస్తుందంటూ కర్తవ్య బోధ చేశారు. యువతలో రాజ్యాంగ అవగాహనను పెంపొందించడం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దార్శనికతను అట్టడుగు స్థాయికి తీసుకెళ్లేందుకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ దేశవ్యాప్తంగా చేసిన ప్రయత్నాలను కాకినాడలోని సి బి సి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీరామమూర్తి కందాల, ఐఐఎస్ ప్రస్తావించారు. రాజ్యాంగ విద్య పాఠ్య పుస్తకాలకు మించి ప్రతి న్యాయ విద్యార్థి కి జీవన విధానంగా మారాలని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లా డైరెక్టర్ బలరాం అన్నారు. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో పౌరుల ప్రాథమిక హక్కులు, ముఖ్యంగా ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు మరియు వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుల కు సంబంధించిన ఏడిఎం జబల్పూర్ కేసును రాజ్యాంగ నిపుణుడు డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్ ప్రస్తావించారు. ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో మిగతా నలుగురితో విభేదించి మరీ.. అత్యవసర పరిస్థితులు పౌరుల హక్కుల్ని లాక్కోలేవు అని ధైర్యంగా తీర్పు రాసిన జస్టిస్ హెచ్.ఆర్. ఖన్నా నుంచి తాను ప్రేరణ పొందినట్లు తెలిపారు. ప్రజాదరణ పొందినా, లేకున్నా రాజ్యాంగానికి అన్ని విధాలా మద్ధతుగా నిలవడమే నిజమైన గొప్పతనమని లా విద్యార్థులకు సూచించారు. వృత్తిపరమైన, వ్యక్తిగత ప్రవర్తన రెండింటిలోనూ రాజ్యాంగాన్ని రోజువారీ మార్గదర్శకంగా పరిగణించాలని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లా ప్రిన్సిపాల్ జయప్రసాద్ పిలుపు నిచ్చారు. సంవిధాన్ దివస్ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులకు రాజ్యాంగంపై క్విజ్, లఘు సమాధాన రచన పోటీలను నిర్వహించారు. విజేతలకు, పోటీల్లో పాల్గొన్న వారికి ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. రాజ్యాంగ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వారిని ప్రశంసిస్తూ కాకినాడలోని సి బి సి ఫీల్డ్ ఆఫీస్ తరపున శ్రీ రామమూర్తి కందాల సన్మానించారు. ఈ సందర్భంగా, కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడమే కాదని, న్యాయాన్ని అర్థం చేసుకోవడానికి, కోర్టులలో నిర్భయంగా వాదించడానికి, కోర్టు వెలుపల కూడా రాజ్యాంగ విలువలను పాటించడానికి కట్టుబడి ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజల అభీష్టాన్ని మన్నించరా ?

● కైకలూరును కృష్ణాలో విలీనం చేయాలని డిమాండు

● పెదపాలపర్రు, కోడూరు గ్రామాల ఇబ్బందులపై సిఎం సమీక్షించాలని వినతి

**ముదినేపల్లి, నవంబర్ 27 (వార్తాప్రభ) :** వైసీపీ ప్రభుత్వ కాలం నాటి జిల్లాల పునర్ విభజన పరంగా ఏర్పడిన సమస్యలు తాజా పునర్ విభజన ప్రక్రియలోనూ పరిష్కారం కాకపోవటంతో, ముదినేపల్లి మండలం పెదపాలపర్రు, కోడూరు గ్రామాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ప్రముఖులు కృషి చేయాలని , సీఎం స్వయంగా వాస్తవ పరిస్థితులను సమీక్షించాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు. వైసీపీ చేపట్టిన అస్తవ్యస్థ పునర్ వ్యవస్థీకరణ ఫలితంగా అప్పటి వరకు కృష్ణ జిల్లాలో ఉన్న కైకలూరు నియోజకవర్గం ఏలూరు జిల్లాలో చేరింది. అది సరైన నిర్ణయం కాదని నియోజక వర్గం ప్రజలు నెత్తి నోరు బాదుకున్న ఫలితం లేకపోయింది. ఎన్నికల సమయంలో చంద్ర బాబు నాయుడు తిరిగి కైకలూరును కృష్ణా జిల్లాలో విలీనం చేస్తామని గట్టి హామీ ఇవ్వడంతో సమస్యకు పరిష్కారం లభిస్తుందని అంతా భావించారు. తరువాత ప్రభుత్వం మారింది. మంచి ప్రభుత్వ పాలనలో తప్పక మంచి రోజులు వస్తాయని భావించారు. కైకలూరు శాసన సభ్యుడు కామినేని శ్రీనివాస్ సైతం ఈ విషయంపై మంత్రి వర్గ ఉపసంఘానికి లేఖ రాశారు. మంత్రి వర్గం సైతం ఈ ప్రతిపాదనను ఆమోదించింది. కానీ ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా మంగళ వారం సీఎం దగ్గర జరిగిన చర్చలలో ఈ అంశాన్ని పక్కన పెట్టేసారు. గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల మార్పు విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ కైకలూరు విషయంలో పార్టీలకు అతీతంగా అందరూ తమ నియోజక వర్గాన్ని కృష్ణాలో విలీనం చేయాలని కోరినా పాలకుల చెవికెక్కలేదు. ఇక్కడ కైకలూరు నియోజక వర్గ స్థాయి వ్యవహారం ఒక ఎత్తు కాగా, ఈ నియోజకవర్గంలోని ముదినేపల్లి మండలం పెదపాలపర్రు, కోడూరు గ్రామాల ఇబ్బందులు వర్ణాతీతమనే చెప్పాలి. కైకలూరు నియోజకవర్గంను కృష్ణా జిల్లాలో కలిపేందుకు అడుగు పడని తాజా పరిస్థితులలో, కనీసం ఈ రెండు గ్రామాలను ప్రజా సౌలభ్యం దృష్ట్యా గుడివాడ రూరల్ మండలంలో కలిపి, కృష్ణా జిల్లాలో కొనసాగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నాటి పునర్ వ్యవస్థీకరణ ఫలితంగా ఈ గ్రామాలు పరిపాలనా సౌలభ్య రహితంగా మారిపోయాయి. పెదపాలపర్రు, కోడూరు గ్రామాలకు నాటి రెవిన్యూ డివిజన్ కేంద్రం గుడివాడ ఐదు నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో, జిల్లా కేంద్రం మచిలీపట్నం 30 కిలోమీటర్ల దూరంలో ఉండేది. కైకలూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఈ గ్రామాలను ఏలూరు జిల్లాకు మార్చటం వల్ల రెవిన్యూ డివిజన్ కేంద్రం, జిల్లా కేంద్రం దాదాపు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏలూరుకు మారిపోయ్యాయి. నిజానికి రెండు దశాబ్దాల క్రితం జరిగిన మండలాల పునర్ విభజన అనాలోచితంగా, అసమగ్రంగా సాగింది. గుడివాడకు అతి సమీపంలో ఉన్న పెదపాలపర్రు, కోడూరు గ్రామాలను గుడివాడ రూరల్ మండలంలో కాక, ముదినేపల్లిలో చేర్చారు. పెదపాలపర్రు సరిహద్దులు పంచుకున్న మోటూరు, కల్వపూడి అగ్రహారం, పర్నాస గ్రామాలు గుడివాడ రూరల్ మండలంలో ఉన్నాయు. గుడివాడ నుండి ముదినేపల్లి మార్గంలో జాతీయ రహదారి వెంబడి ప్రయాణం ప్రారంభిస్తే పెదపాలపర్రు గ్రామం ముందుగా వస్తుంది. తరువాత గుడివాడ పట్టణానికి దూరంగా ఉన్న కల్వపూడి అగ్రహారం, పర్నాస గ్రామాలు వస్తాయి. కానీ ఆశ్చర్య పోవాల్సిన విషయం ఏమిటంటే గుడివాడకు అతి సమీపంలో ఉన్న పెదపాలపర్రు గ్రామం ముదినేపల్లి మండలంలోనూ, దూరంగా ఉన్న గ్రామాలు గుడివాడ రూరల్ మండలంలో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితి రాష్ట్రంలో మరెక్కడా ఉండక పోవచ్చు. ఈ ప్రత్యేక సమస్యను ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం పరిష్కరించ వలసిన అవసరం ఉంది. ఈ గ్రామాలను దత్తత తీసుకున్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు శాఖలు గుడివాడ పట్టణంలోనూ, గుడివాడ రూరల్ మండలం మోటూరులో ఉన్నాయి. ఈ గ్రామాలకు చెందిన రైతుల బ్యాంకు ఖాతాలు పూర్తిగా గుడివాడ పట్టణంలోని కెడిసిసిబి బ్యాంకులో ఉండగా, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సైతం గుడివాడే కేటాయించబడి ఉంది. గ్రామస్థుల వైద్య అవసరాలకు సైతం 5 కిలోమీటర్ల దూరంలో గుడివాడే కీలకం. గ్రామస్థులకు గుడివాడ రూరల్ మండలం దొండపాడు, పాత చవటపల్లి , మోటూరు, గుడ్లవల్లేరు మండలం చంద్రాల, విన్నకోట గ్రామాలలో సైతం వ్యవసాయ భూములు ఉండగా, వైసీపీ ప్రభుత్వం చేసిన జిల్లా మార్పు ఫలితంగా ఆస్తులు ఒక జిల్లాలో నివాసం మరోక జిల్లాలో అన్న చందంగా మారింది. ఏలూరు జిల్లాలో గ్రామస్థులు నివాసం కాగా, పిల్లలు కృష్ణా జిల్లా గుడివాడలో విద్యాభ్యాసం చేస్తారు. వారి ధృవీకరణ పత్రాలలో కృష్ణా జిల్లాగా నమోదు అవుతుంది, కాని తల్లి దండ్రుల నివాసం ఏలూరు జిల్లాలో ఉన్నట్లు అయ్యింది. పొట్ట చేతపట్టుకుని విభిన్న అవసరాల కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలు వెళ్లినప్పుడు ఇది సమస్యగా మారుతుందన్నది నిపుణుల అభిప్రాయం. ఉద్యోగ అవకాశాల పరంగా కృష్ణా, ఏలూరు జిల్లాలు రెండు జోన్ల పరిధిలో ఉంటే వీరి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. లోకల్ స్టేటస్ విషయంలోనూ సమస్యలు తలెత్తుతాయి. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ కోరుతున్న విధంగా కైకలూరును కృష్ణా జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది సాధ్యం కాకపోతే కనీసం ముదినేపల్లి మండలం పెదపాలపర్రు , కోడూరు గ్రామాలనైనా పూర్వం మాదిరి కృష్ణా జిల్లాలో కొనసాగించాలని కోరుతున్నారు. పెనమలూరు, గన్నవరం తరహాలో చూడవద్దని కోరుతున్నారు. ఇది నియోజక వర్గ ప్రజల ఉమ్మడి ఆకాంక్ష మాత్రమే కాదని, తమది కృష్ణా జిల్లా అని చెప్పుకోవటం ఆత్మ గౌరవం వంటిదన్నది ఇక్కడి భావనగా ఉంది. ఈ సమస్య స్పష్టంగా సీఎం దృష్టికి చేరితే ఆయన తప్పక స్పందిస్తారన్న ఆశాభావం ఇక్కడి ప్రజల్లో ఉంది.

# జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టండి : శాసనసభ్యులు యార్లగడ్డ

● ఎన్.హెచ్ పిడి కి యార్లగడ్డ విజ్ఞప్తి



**గన్నవరం,నవంబర్ 27 (వార్తాప్రభ) :** చెన్నై- కోల్ కత్తా జాతీయ రహదారిపై గన్నవరం నియోజకవర్గం పరిధిలో నానాటికి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జాతీయ రహదారుల సంస్థ అధికారులను కోరారు. ఈ మేరకు జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాసాగర్ కు వినతి పత్రం అందచేశారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరిగిందని యార్లగడ్డ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను డిమాండ్ చేసారు. 65 నెంబర్ జాతీయ రహదారి బొమ్ములూరు టోల్గేట్ నుండి గన్నవరం ఆర్టీవో చెక్పోస్ట్ వరకు ఉన్న 33 కిలోమీటర్ల పొడవునా 2024 వ సంవత్సరం 102 ప్రమాదాలు జరగగా ఈ ఏడాది ఇప్పటివరకు 84 ప్రమాదాలు జరిగాయని చెప్పారు. ఈ 33 కిలోమీటర్ల పరిధిలో నే ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వీరవల్లి హెచ్పి ఆయిల్ బంకు వద్ద జాతీయ రహదారి మలుపు ఉండటంతో అక్కడ అధికవేగంతో వీళ్ళే వాహనాల వేగం కంట్రోల్ అవ్వక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా పెద్దావుటపల్లి ఫ్లైఓవర్ నుండి ఆర్టీవో చెక్పోస్ట్ వరకు రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరగడంతో పాటు ప్రాణ నష్టం అధికంగా ఉందన్నారు. ఆర్టీవో చెక్పోస్ట్ సమీపంలో ఈ నెల 23వ తేదీ ఉదయం, రాత్రి ఒకేరోజు రెండు ప్రమాదాలు జరగటం ప్రమాదాల తీవ్రతకు అద్దం పడుతుందన్నారు. జాతీయ రహదారిపై వాహనాల అతివేగంగా వెళ్లడం ప్రమాదాలకు ఒక కారణంగా ఆయన పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల వద్ద, మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో వేగ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. హనుమాన్ జంక్షన్ నుండి విజయవాడ వచ్చే వైపు పెద్దావుటపల్లి నుండి ఆర్టీవో చెక్పోస్ట్ వరకు జాతీయ రహదారి 1075 కిలోమీటర్ల నుండి 1077 కిలోమీటర్ల వంకు ' వై ' ఆకారంలో ఫ్లైఓవర్ నిర్మిస్తే ప్రమాదాలు నివారణకు వీలుంటుందని వివరించారు. చిన్న వటపల్లి బైపాస్ ప్రారంభంలో రహదారి అనుసంధానం పూర్తి చేయాలని, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను ఆర్టీవో చెక్పోస్ట్ వరకు రానీయకుండా ముందుగానే మళ్లించాలని సూచించారు. అదేవిధంగా జాతీయ రహదారి పై పాఠశాలలు ఉన్న చోట్ల వాహనాల వేగ నియంత్రణకు మూవింగ్ బారికేడ్లు ఏర్పాటు చేయాలని, సర్వీస్ రోడ్లు ప్రారంభంలో క్యాట్ ఐ లు, రేడియం స్టిక్కర్లు, బ్లింకింగ్ రెడ్ లైట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. సర్వీస్ రోడ్లు ప్రారంభం అయ్యే చోట్ల వాహన దారులకు కనిపించేలా సూచికలు ఏర్పాటు చేయాలని యార్లగడ్డ విజ్ఞప్తి చేసారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## శబరిమలై మహాపాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన అయ్యప్ప స్వాములు



**శేరిలింగంపల్లి,నవంబర్ 27 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ హఫీజ్ పెట్ నుంచి శబరిమలకు మహాపాదయాత్రగా కైతాపురం కుమ్మరి శ్రీశైలం మరియు మునిగొండ సాయి తేజ్ సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ శ్రీధర్మశాస్త్ర పాదయాత్ర బృందం గడ్డం వెంకటేష్ యాదవ్ మరియు జాదవ్ వెంకటేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో వెళ్లి అయ్యప్ప నామస్మరణలతో దిగ్విజయంగా మహాపాదయాత్ర ముగించుకొని అయ్యప్ప దర్శనం పూర్తి చేసుకుని తిరిగి స్వగ్రామం చేరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కైతాపురం కుమ్మరి శ్రీశైలం మాట్లాడుతూ గురు స్వాములు ఇరువురు దాదాపు 200 మంది స్వాములకు మూడు పూటలా భోజనం మరియు వసతులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పాదాభివందనములు చేయడం జరిగింది.మహా పాదయాత్ర దిగ్విజంగా పూ్త కావడంలో ముఖ్య పాత్ర పోషించినటువంటి తమ తల్లిగారు మల్లమ్మ, భార్యా పిల్లలు, కుటుంబ సభ్యులు, సహాయ సహకారాలు అందించిన బంధుమిత్రులు, గ్రామస్తులు శ్రేయోభిలాషులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ హరిహర పుత్రుడు అయ్యప్ప శుభాశీస్సులు అందరి పైన ఉండాలని ఆకాంక్షించడం జరిగింది.ఈ పాదయాత్ర కార్యక్రమంలో గురు స్వాములు,స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ఎన్.సి.సి. ముఖ్య ఉద్దేశం

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ.**





**శేరిలింగంపల్లి,నవంబర్ 27 (వార్తాప్రభ):** మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన ఎన్ సీసీ దినోత్సవం కార్యక్రమంలో మండల విద్యాధికారి(ఎంఈఓ) వెంకటయ్య,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మియపూర్ ఉన్నత పాఠశాలలో ఎన్.సీ.సీ. దినోత్సవం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని,ఎన్ సీసీ యొక్క ప్రధాన లక్ష్యం పాఠశాల మరియు కళాశాల విద్యార్థులలో క్రమశిక్షణ,దేశభక్తి మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ఎన్.సీ.సీ ప్రధాన లక్ష్యం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.స్వాతంత్ర్యానంతర భారతదేశంలో అవసరం నుండి ఎన్ సీసీ పుట్టింది.నేడు,ఇది భారతదేశంలోని 780 జిల్లాల్లో 713 జిల్లాలను విస్తరించి ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫాం ధరించిన యువజన సంస్థగా కీర్తింపబడుతుంది.విద్యార్థులకు ప్రాథమిక సైనిక శిక్షణ,డ్రిల్ మరియు ఆయుధాల వినియోగం వంటి వాటిపై శిక్షణ ఇస్తారు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ప్రతీ పాఠశాలలో విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగ,కరాటే లాంటివి విదిగా నిర్వహించాలని సూచిస్తూ,ప్రభుత్వ పాఠశాలలకు ఎల్లపుడు తనవంతు కృషి చేస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియజేసారు..విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల ప్రదనోపాధ్యాయురాలు వసుందర ని కొనియాడారు..ఎన్ సిసి లో ఉత్తమ ప్రదర్శన చేసినవారికి సర్టిఫికెట్స్ పిఏసి చైర్మన్ గాంధీ ప్రదానంచేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు వసుంధర,ఎంపీపీ ప్రధానోపాధ్యాయులు యూసఫ్,ఉపాధ్యాయులు మదన్ మోహన్ బాల్ రెడ్డి, వీణ,శ్రీలక్ష్మి,ఎన్సిసి ఇంచార్జ్ హిమబిందు స్థానిక నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,గంగాధర్,మహేందర్ ముదిరాజ్, మహమ్మద్ ఖాజా,జాఖీర్,వెంకటేశ్వరరావు సుప్రజ చంద్రకళ, జ్యోతి,నరేష్ నాయక్, వెంకటేష్ గౌడ్,సాంబయ్య,రాజేశ్వరి,రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీబీసీ ప్రదర్శనను సందర్శించిన భారత అదనపు సొలిసిటర్ జనరల్ బి. నరసింహ శర్మ




**హైదరాబాద్ :నవంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీలు నిర్వహించిన 'ఫోటో ఎగ్జిబిషన్'ను తెలంగాణ హైకోర్టు- భారత అదనపు సొలిసిటర్ జనరల్ బి. నరసింహ శర్మ సందర్శించారు.సీబీసీ, పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్‌తో కలిసి రాజ్యాంగ దినోత్సవం, వందేమాతరంఏ150 సమాచార ప్యానెళ్లను నరసింహ శర్మ ఆసక్తిగా తిలకించారు. అనంతరం కేశవ్ మెమోరియల్ న్యాయ కళాశాల (కేఎంసీఎల్) విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత ప్రాచీన రాజధర్మ సూత్రాలే పునాదిగా ఉన్న మన రాజ్యాంగం అత్యున్నత ధర్మమని వ్యాఖ్యానించారు.రాజ్యాంగంలోని ప్రవేశికను అర్థం చేసుకోవాలనీ, జాతీయ సమగ్రతను కాపాడాలని, రాజ్యాంగ నిర్మాతలు అందించిన ఫలాలను గుర్తుంచుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. విధులతో పాటే హక్కులు లభిస్తాయని గుర్తు చేస్తూ రాజ్యాంగ విలువలను సామాన్య ప్రజలకు చేరవేయాలని ఆయన యువతకు విజ్ఞప్తి చేశారు.విద్యార్థులతో మాటామంతీలో భాగంగా చట్టం, రాజ్యాంగ సంబంధిత అంశాలపై విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు అదనపు సొలిసిటర్ జనరల్ సమాధానమిచ్చారు.ఐదు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శన బుధవారం ప్రారంభమవగా ఈ నెల 30 వరకు అందుబాటులో ఉంటుంది.

# మాట తప్పని నాయకులు మక్కాన్ సింగ్!!

● జనం నాడి తెలిసిన ప్రజా నేత ● రామగుండం అభివృద్ధికై అలుపెరుగని కృషి ● 800మెవా థర్మల్ ప్లాంట్ ఏర్పాటు హర్షనీయం ● సింగరేణి రామగుండం 1 కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జనగామ శ్రీనివాస్ గౌడ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**మాట తప్పని నాయకులు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అని సింగరేణి రామగుండం 1 కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జనగామ శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. ఈ మేరకు గురువారం ఓపెన్ కాస్ట్ 5 ప్రాజెక్టు గని ఆవరణలో రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ పై 500 మెగావాట్ల కేంద్రం ఏర్పాటు ప్రకటన ప్రభుత్వ ఆలోచనలను స్వాగతిస్తూ సింగరేణి కార్మికులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ....... జనం నాడీ తెలిసిన ప్రజా నేత రామగుండం అభివృద్ధికై అలుపెరుగని కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సరియైన ప్రజాపాలన అందిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. రామగుండానికి పునర్ వైభవం తీసుకువచ్చే విధంగా చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలలో పూర్తి విశ్వాసాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అరగంటి కృష్ణ, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అగ్గిపెట్టె హరీష్ రావు దిమాక్ తక్కువ మాటలు మాట్లాడకు!!

● రామగుండం అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు ● పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గానికి చేసింది ఏమిటి? ● కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్





**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**అగ్గిపెట్టె హరీష్ రావు దిమాక్ తక్కువ మాటలు మాట్లాడకు అని కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర క్యాబినెట్ ప్రకటన చేసిన తర్వాత బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు అక్కసు వెళ్ళగక్కుతూ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే విధంగా తప్పుడు ఆరోపణలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు గట్ల రమేష్ మాట్లాడుతూ....... రామగుండం అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గానికి చేసింది ఏమిటి అని ప్రశ్నించారు. ఈ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, ధీటి బాలరాజు, ముస్తఫా , యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయ దుర్గం లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి

# ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తా

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,నవంబర్ 27 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామం లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.రాయదుర్గం గ్రామం లోని ప్రజలు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,స్థానిక నేతలతో కలిసి సమస్యలపై ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ పాదయాత్ర చేశారు .ప్రధానంగా పురాతన భూగర్భ డ్రైనేజి పైపులైన్‌లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పైపులు దెబ్బతినడం వల్ల డ్రైనేజి నీరు తరచుగా నిలిచిపోతూ,డ్రైనేజి నీరు ఓవర్‌ఫ్లో ఇళ్లలోకి చేరి రోజువారీ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.పురాతన నీటి భూగర్భ డ్రైనేజి పైపులైన్‌లను ఆధునిక పైపులైన్‌లతో మార్చి,భూగర్భ డ్రైనేజి పైపులైన్ ఏర్పాటుకు చర్యలుతీసుకోవాలని కోరారు.వీటితో పాటు పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు వాటిని నోట్ చేసుకొని వీలైనంత త్వరగా అందుకు అవసరమైన నిధులు కేటాయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు ఆదేశించారు.పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తలెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.పురాతన నీటి పైపులైన్‌లను ఆధునిక పైపులైన్‌లతో మార్చి,నీటి సరఫరా వ్యవస్థ మెరుగుపరిచి పరిపుష్టమైన మంచినీటి సరఫరా కోసం కొత్త మోటార్‌లు,పంప్‌హౌస్‌లు,ఏర్పాటు చేస్తామని అన్నారు.ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యుఎస్ డీజీఎం నరేందర్ రెడ్డి,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఈఈ శిరీష,ఏ ఏం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి,ఎంటమాలజీ ఏఈ తనూజ,సీనియర్ నాయకులు అనిల్ గౌడ్, నరేందర్ ముదిరాజ్,నందు,కృష్ణ ముదిరాజ్,కృష్ణ యాదవ్,నరేందర్ యాదవ్,శ్యామ్ యాదవ్,మహేందర్,సురేందర్ ,అశోక్,సురేష్,దయాకర్,తిరుపతి,దుర్గా రామ్,సతీష్ గౌడ్,శ్రీశైలం ,శాప్లెట్ రాజు,గణేష్,రాజేందర్,ప్రవీణ్,ఇందిరా ,శ్రీను,రాజు, యాదయ్య, గోవిందా,వాసులు,జి.హెచ్.ఎం.సి అధికారులు,వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి,స్థానిక నేతలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమం

**వయోధికులకు ఫ్లైట్ మూవింగ్ రెస్టారెంట్ లో ఆనందకరమైన క్షణాలు అందించిన సంకల్ప ఆర్గనైజేషన్, వసుంధర డైమండ్స్ ఆటపాటలతో అలరించిన వయోధికులు, పేద విద్యార్థులు**








**దుండిగల్, నవంబర్ 27, (వార్తాప్రభ) :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ జిల్లా పరిధిలోని హోమ్ ఫర్ ది డిజేబుల్ %డ% ఏజ్డ్, లిటిల్ సిస్టర్స్ ఓల్డ్ ఏజ్ హోమ్, మిషనరీ ఆఫ్ చారిటీ మదర్ తెరిసా హోమ్, కు చెందిన 40 మంది వయోధికులను అలాగే పేద విద్యార్థులను ఆనందపరచడానికి వారు ఊహించని విధంగా ప్రత్యేక కార్యక్రమం కోసం గురువారం దుండిగల్ లోని కదిలే విమాన హోటల్ (ఫ్లైట్ రెస్టారెంట్ మూవింగ్ హోటల్) కు తీసుకు వెళ్ళి. వయోధికులు, పేదపిల్లలు ఆనందంగా పాల్గొనే విధంగా చిన్న చిన్న ఆటలు, వినోదాత్మక కార్యక్రమాలు, పాటలు నిర్వహించారు. అనంతరం వయోధికు లతో కేక్ కట్ చేయించి వారిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాలు వృద్ధులలో మానసిక ఉల్లాసాన్ని పెంచడంతో పాటు సామాజిక పరిచయాలు పెరిగేందుకు సహాయపడ్డాయి. తదుపరి, వారి అభిరుచిని దృష్టిలో ఉంచుకొని ఇష్టమైన ఆహార పదార్థాలను ప్రత్యేకంగా వడ్డించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులు మాట్లాడుతూ...ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు ఈ సంతోషకరమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం మొత్తం ముగిసిన తర్వాత, ప్రతి వయోధికుడినీ క్షేమంగా, గౌరవంతో తిరిగి ఆయా వృద్ధాశ్రమాలకు చేరవేయడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో, అలాగే సంకల్ప ఆర్గనైజేషన్, వసుంధర డైమండ్స్ వారి సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. వృద్ధుల ఆనందం, సంతోషభావం, వారి ముఖాలపై కనిపించిన చిరునవ్వులు ఈ కార్యక్రమానికి నిజమైన విజయపతాకాన్ని అందించాయి.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## అంగరంగ వైభవంగా దత్త సాయి జయంతి!!

**మహా క్షీరాభిషేకం, పూలాభిషేకం విశిష్ట కార్యక్రమాలు**
**సాయి ప్రసాదంగా మహా అన్నదానం**
**షిరిడి సాయిబాబా మందిర్ చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్**



**పెద్దపల్లి/ రామగుండం: నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**డిసెంబర్ 4వ తేదీ గురువారం రోజున దత్త సాయి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆ ఆలయ కమిటీ చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం షిరిడి సాయిబాబా మందిరంలో జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించి చైర్మన్ సతీష్ కుమార్ మాట్లాడారు. 108 మంది పుణ్య దంపతులచే మహా క్షీరాభిషేకం, పూలాభిషేకం విశిష్ట కార్యక్రమాలు నిర్వహించబడతాయని, పూజల అనంతరం సాయి ప్రసాదంగా మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహా పండిత పూజారి రాంపల్లి మురళీధర శర్మ మంత్రోచ్ఛరణల నడుమ విశిష్ట పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, భక్తులు దత్త సాయి జయంతి వేడుకలకు హాజరై సాయి ఆశీర్వాదం పొంది మహా ప్రసాదాన్ని స్వీకరించాలని ఈ సందర్భంగా ప్రజలను, భక్తులను ఆలయ కమిటీ చైర్మన్ కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సాయి మాల ధరణీకులు తిరుపతి, మధు, కోటి, రజిని, వెంకటమ్మ, పద్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిధుల ఖర్చుల వివరాలు ఇంటర్నెట్ లో ఉంచాలి

**సుప్రీం కోర్ట్ లో పిల్ పిటిషన్ దాఖలు చేసిన ప్రముఖ సామజిక నేత అందె రఘు**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 27, (వార్తాప్రభ) :** భారతదేశం లో ప్రభుత్వ నిధులు అభివృద్ధి, పథకాల కోసం ఎంత నిధులను కేటాయిస్తున్నారు, అవి ఎందుకోసం ఖర్చు చేస్తున్నారు. ఆ వివరాలు ప్రజలు సమాచార హక్కు చట్టం క్రింద (ఆర్.టి.ఐ) దరఖాస్తు చేయాల్సిన అవసరం లేకుండా స్వచ్ఛందంగా ఇంటర్నెట్ లో పొందుపర్చాలని ప్రముఖ సామాజిక వేత్త అందే రఘు అన్నారు. ఆయన మాట్లాడుతూ... ప్రజాధనం ఖర్చుల వివరాలు ఇంటర్ నెట్ లో ఉంచడం వల్ల ప్రజలకి ప్రతీ రూపాయి ప్రభుత్వం ఎందుకోసం ఖర్చు చేస్తుందో స్పష్టంగా తెలుస్తుందని, ప్రజలకి ప్రభుత్వానికి మధ్య పారదర్శకత పెరిగి అవినీతి తగ్గుతుందని తెలిపారు. అలాగే గత నెల అక్టోబర్14 న తాను సుప్రీం కోర్టు లో భారత రాజ్యాంగం ఆర్టికల్ 32 కింద ప్రజా ప్రయోజన వాజ్యం (పిల్) దాఖలు చేశానని అది విఫలం అయిందని త్వరలో విచారణకు వస్తుందని తెలియజేశారు.

# నసీమా అల్లాహ్ దూత!!

**కులమత బేధాలు లేకుండా సేవా కార్యక్రమాలు**
**పేరుకు తగ్గట్టుగానే భరోసా ఆ సంస్థ**
**నసీమా సేవలకు పలువురి ప్రశంస**



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**నసీమా అల్లాహ్ దూత అని కొందరు, నసీమా మానవతా హృదయురాలు అని మరికొందరు ప్రశంసిస్తూ కితాబునిస్తున్నారు. నిత్యం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏదో ఒక చోట కుల, మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, పేదవారికి భరోసాగా నిలుస్తూ ఆపన్న హస్తము అందిస్తున్న భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు నసీమా సేవకు కేరాఫ్ అడ్రస్ అని చప్పట్లతో అభినందిస్తున్నారు. తాజాగా గురువారం గోదావరిఖని జవహర్ నగర్ లో నివాసముండే కొమురయ్య గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న ఆ సంస్థ నిర్వాహకురాలు నసీమా కొమురయ్యకు వాకింగ్ స్టాండ్ ఉచితంగా అందజేశారు. తాను త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఇకముందు కూడా సహాయ సేవలు అందిస్తానని కొమరయ్యకి, వారి కుటుంబానికి భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధుబాబు, సరస్వతి పాల్గొన్నారు.